

' అనుమతుల్లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటాం '

నవ తెలంగాణ - మిడ్జిల్

దుందిబి పరివాహ ప్రాంతాల నుంచి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రాజీవ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం దుందిబి వాగు నుంచి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నారని సమాచారం రావడంతో, మండల గిర్దవరి రామాంజనేయులు, వీఆర్ఏలు సంఘటన స్థలానికి వెళ్లి టిప్పర్ పట్టు కున్నారు. అనంతరం పోలీస్ స్టేషనుకు తరలించామని ఆయన తెలిపారు. ప్రభుత్వ నుంచి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని పెర్కొన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
శనివారం 11 మార్చి 2023



బీఆర్‌ఎస్‌లో బీటలు?

- రాజీనామా బాటలో ముఖ్య నాయకులు
- నియంతృత్వ విధానం నచ్చకపోవమే కారణమా ?
- ఎన్నికలకు ఏడాది ముందే ప్రకంపనలు
- ఎమ్మెల్యేలపై నాయకుల ఆగ్రహం ...

అధికార పార్టీకి చెందిన ఎంపీ, ఎమ్మెల్సీ అయినా... మా పరిధిలోనే పనిచేయాలి. కాదు కూడదు అంటే చూస్తూ ఊరుకోం. మీకు వచ్చిన స్పేషల్ గ్రాంటు ఖర్చు చేయాలన్నా.. మా అనుమతి తీసుకోవాల్సిందే. మాకు తెలియకుండా నియోజకవర్గంలో ఒక ఫ్లెక్సీ పెట్టినా... వాట్సప్‌లో పోస్టు చేసినా..మీకు పుట్టగతులుండవు అంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు స్థానిక ఎమ్మెల్యేలు. ఎమ్మెల్యేలు ఏర్పాటు చేసిన బ్యానర్‌లో వారి ఎంపీ, ఎమ్మెల్యేల ఫోటోలుండవు.వీరు సొంతంగా ఏర్పాటు చేసుకుంటే అడ్డుకుంటున్నారు. ఇది ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్యేలు,ఎంపీలు,ఎమ్మెల్సీల మధ్య జరుగుతున్న వివాదం. ముదిరి రాజీనామాల దాక వెళ్లింది. ఇంతటితో ఆపకపోతే వచ్చే ఎన్నికల్లో దీని ప్రభావం ఉంటుందని అధికార పార్టీ నాయకులు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నాగర్‌కర్నూల్, గద్వాల, వనపర్తి జిల్లాలకు ప్రతినిధ్యం వహిస్తున్న ఎంపీ పోతుగంటి రాములుతో అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడిన తీరు మీడియాలో వచ్చింది. నాకు తెలియకుండా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలో బ్యానర్‌లు పెట్టరాదని ఫోన్‌లో హెచ్చరించారు. నేను జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉన్నాను. నా నిర్ణయమే పైన లంటూ హుకుం జారీ చేశారు.అంతేకాదు ఎంపీ పోతు గంటి రాములు సైతం సమాధానమిచ్చారు. నేను ఎంపీగా ఉన్నాను. జడ్పీ చైర్‌పర్సన్ నియామక సమయంలో మీరు వ్యవహరించిన తీరు ఇదేనా...అని వారు ప్రశ్నించారు. కనీసం ఎంపీగా నాకు గౌరవం ఇవ్వలేదని బాద పడ్డారు. అయినా ఎమ్మెల్యే తీరు మార్చుకోకుండా తన వ్యవహార శైలినే కొనసాగించారు. ఇప్పుడే కాదు మునుముందు సైతం నావిధానం ఇలాగే ఉంటుందని హెచ్చరించారు. ఈ మాటల యుద్ధం ఇలా కొనసాగుతుండగానే వనపర్తిలో మరో వివాదం రేగింది. స్థానిక ఎమ్మెల్యే మంత్రి నిరంజన్‌రెడ్డి మీద కోపంతో పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి, వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, వనపర్తి జడ్పీ చైర్‌పర్సన్ లోక్‌నాథ్‌రెడ్డి రాజీనామాలు చేయనున్నారు. వీరు మొదటి నుంచి మంత్రివైఖరిని నిరసిస్తూ...విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. వీరితో సర్పంచులు, ఎంపీటీలు, స్థానిక ప్రజా ప్రతినిధులు సైతం రాజీనామా బాటలో ఉన్నారు. ముగింపు పలకపోతే బీఆర్‌ఎస్‌కు బీటలు తప్పవని విశ్లేషకులు భావిస్తున్నారు.

ప్రజాప్రతినిధుల మధ్య వివాదం

నాగర్‌కర్నూల్ జిల్లాలో బీఆర్‌ఎస్‌కు మరింత గడ్డుకాలం ఎదుర్కోంటుంది. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రిజనార్ధన్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోధర్‌రెడ్డి మధ్య పచ్చి గడ్డి బగ్గున మండే పరిస్థితులు ఉన్నాయి. సీనియర్ నాయకుడు ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోధరెడ్డిపై ఎమ్మెల్యే ఆంక్షలు విధిస్తున్నాడు. నాకు తెలియకుండా నియోజక వర్గంలో ఎక్కడా తిరుగోద్దని హుకుం జారీ చేస్తున్నారు. కూచుకుళ్ల దామోధర్‌రెడ్డి వర్గంకు చెందిన కార్యకర్తలను కేసుల పాలు చేస్తూ... బయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఎమ్మెల్సీ ఫండ్స్ సైతం ఆయన చెబితే ఖర్చు చేయాలని చెబుతున్నారంటే ఎమ్మెల్యే తీరు ఎలా ఉందో మనకు అర్థమమౌతుంది. కొల్లాపూర్ నియోజక వర్గంలోనూ... ఇదే పరిస్థితి నెలకొన్నది. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, మధ్య మాటాల యుద్ధం మొదలైంది. సమావేశంలోనే వర్గపోరు రాజుకుంటుంది. దాడుల వరకు వెళ్లింది. ఇక్కడ కసిరెడ్డి నారాయణరెడ్డికి మంచి ప్రజా ఆదరణ ఉంది. ఈసారి ఎన్నికల్లో ఇక్కడ నారాయణరెడ్డివైపు ఓటర్లు మొగ్గ చూపే అవకాశాలున్నాయి. ఇక అలంపూర్‌లోనూ బీఆర్‌ఎస్‌లో రెండు గ్రూపులున్నాయి.గద్వాలలో అదే పరిస్థితి నెలకొంది.ఇక మహబూబ్‌నగర్, నారాయణపేట, దేవ రకద్ర, జడ్చర్లలోనూ... వర్గ పోరు ఉంది. జడ్చర్లలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మన్నె జీవన్‌రెడ్డి మధ్య పోటీ ఉంది. ఎన్నికల వరకు ఇలాగే ఉంటే సమస్య మరింత జఠిలంగా మారి బీఆర్‌ఎస్‌కు నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని పలువురు నాయకులు తెలిపారు.

అమ్మపూర్ రైతులను ఆదుకోవాలి

- వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

అమ్మాపూర్ కురుమూర్తి స్వామి పెద్దతిప్ప గుట్టకు వేసిన క్వారీని వెంటనే రద్దు చేయాలని శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు మాట్లాడుతూ కురుమూర్తి స్వామి గుట్టకు తోవ్వుతున్న క్వారీ పనులను నిలిపి వేసేంతవరకు పోరాటం నిర్వహిస్తామని, కురుమూర్తి స్వామి గుట్టకు తోవ్వుతున్న క్వారీ పనులను నిలిపివేసేంతవరకు పోరాటం నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ క్వారీ థవ్వకం వల్ల చాలామంది రైతులు నష్టపోతున్నారని అన్నారు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ మాట్లాడుతూ క్వారీ తవ్వకం వలనవారి తవ్వకం వలన ఇప్పటికే చాలా బోరుబావులు ఓడిపోయాయని అన్నారు. కొంతమంది రైతులను మభ్యపెట్టి గ్రామంలో కురుమూర్తి స్వామి గుట్టకు తొవ్వుతున్నరని తెలిపారు. పనులు నిలిపివేయాలని చుట్టుపక్కల ఉన్న రైతుల పంట పొలా లను కాపాడాలని కోరారు. గత సంవత్సరం నుండి రైతులు తమ పొలాల్లో పంటలు పండటం లేదన్నారు రైతులు వేసుకున్న బోర్లు మొత్తం పుడుక పోతుందని అన్నారు బోరు బండితో డ్రిల్లింగ్ వేయడం వలన భూమి అదిరి బోర్లు.పంటలు నాశనం అవుతున్నాయని వారు అన్నారు .తక్షణమే క్వారీ పనులు నిలిపివేయకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ చింతకుంట మండల అధ్యక్షులు మద్దూరు రవీందర్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు , సహాయ కార్యదర్శి భగవంతు, జిల్లా నాయకులు దయాల కురుమూర్తి గ్రామ రైతులు శ్రీను ,జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందిగా నిర్వహించాలి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 15 నుంచి జరిగే ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహి ంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భరత్, ప్రశాంత్ కోరారు. శుక్రవారం డిఐఈఓ వెంకటేశ్వర్లు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్ష జరిగే కేంద్రాలలో కనీసమైన మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఒక నిమిషం అనే నిబంధన ఎత్తివేయాలని, 5 నిమిషాలు పరీక్ష కేంద్రానికి విద్యార్థి లేటు వచ్చిన అనుమతించాలన్నారు. చాలామంది విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల నుంచి రావడం జరుగుతుందని గుర్తు చేశారు. సమయానికి బస్సులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడతారన్నారు. ప్రతి తరగతి గదిలో ఫ్యాన్లు మరియు లైట్స్, టాయిలెట్స్, ఉండే విధంగా చూడాలన్నారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల్లో మెడికల్ క్యాంప్ ఉండే టట్టు చూడాలని అన్నారు. తక్షణమే ప్రతి పరీక్ష కేంద్రం దగ్గరికి వెళ్లి అన్ని సదుపాయాలు ఉండేటట్లు చూడాలని అన్నారు. కార్యక్రమం లో నాయకులు.భరత్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



అయిజ : అయిజ పురపాలక సంఘం పరిధిలో అంబెడ్కర్ చౌక్ నుండి సంత బజార్ యాంకన్న కట్ట వరకు మిషన్ భగీరథలి పనులలో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను మున్సి పల్ చైర్మన్ చిన్న దేవన్న పరిశీ లించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణపనులు నాణ్యతతో వేగంగా చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య ,అసిస్టెంట్ ఇంజనీర్ గోపాల్,కౌన్సిలర్ చాకలి నర్సింహులు, మిషన్ భగీరథ కాంట్రాక్టర్ కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

ఉచిత ఆరోగ్య శిబిరం విజయవంతం

నవతెలంగాణ - వెల్దండ

మండల పరిధిలోని చెరుకూరు గ్రామంలో శుక్రవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.168 మందికి డాక్టర్ అఖిల్ ఆధ్వర్యంలో కామినేని హాస్పిటల్ డాక్టర్లచే ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.అనంతరం రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చేర్యూర్ గ్రామ సర్పంచ్ రేవతి, రాజశేఖర్ , ఉప సర్పంచ్ నరసింహ, వార్డు సభ్యులు బీమాజు, లాలయ్య, మీసాల రాజు చంద్రమౌళి, కోఆప్షన్ నెంబర్ యాదయ్య ,పూరి రమేష్, విజేష్, రాఘవేందర్, శేఖర్, చెన్నయ్య రామ పెద్దలు పాల్గొన్నారు.

హర్షవర్ధన్ రెడ్డిని గెలిపించాలి

- డీసీసీ అధ్యక్షుడు జి. మధుసూదన్ రెడ్డి



నవతెలంగాణ -మహబూబ్ నగర్

హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లా టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జి.మధు సూదన్ రెడ్డి కోరారు. శుక్రవారం మహబూబ్‌నగర్ పట్టణంలో పోలీసు లైన్‌లో గల ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్సీ అభ్యర్థి హర్షవర్ధన్ రెడ్డితో కలిసి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జిఎంఆర్ ఎన్నికల ప్రచారం నిర్వహి ంచారు. కాంగ్రెస్ అభ్యర్థికి ఓట్లు వేయాలని కోరారు. ఈ సందర్భంగా జియంఆర్ మాట్లాడుతూ డీఏలు, జీతాలు, పెన్షన్ల విషయంలో ఉపాధ్యా యులకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందని ఆరోపించారు. నిరంతరం ఉపాధ్యాయ సమస్యలపై పోరాడుతూ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి తన ఉద్యోగానికి సైతం రాజీనామా చేసి ఉపాధ్యాయుల తరపున పోరాడుతున్న గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డికి అందరూ మద్దతు ఇవ్వాలని ఉపాధ్యా యులను ఆయన కోరారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నిక లల్లో క్రమ సంఖ్య 10 దగ్గర ఒకటి రాసి మొదటి ప్రాధాన్యత ఓటుతో హర్ష వర్ధన్ రెడ్డిని గెలిపించగలరని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కేసుల పరిశోధన త్వరగా పూర్తి చెయ్యాలి : ఎస్పీ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



జిల్లాలో ఫోక్సో ,ఎస్సీ, ఎస్టీ , గ్రేవ్ క్రైమ్ కేసుల పరిశోధన వేగంగా పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ కే నర సింహ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎస్పీ నరసింహ సిబ్బందికి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పొక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ క్రైమ్ కేసుల యందు పరిశోధన త్వరితగతిన పూర్తి చేయడంలో శ్రద్ధ వహించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నకిలీ విత్తనాల మీద ప్రత్యేక శ్రద్ధ వహించలన్నారు, పేలుడు పదార్థాల అక్రమ నిలువలు పై తగిన చర్యలు తీసుకొవాలన్నారు. రాబోయే ఎమ్మెల్సీ ఎలక్షన్ నందు అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సీసీటీఎన్ఎస్ నందు సర్టిఫికెట్స్ అప్లోడ్ చేయడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచిన మొదటి మూడు పోలీస్ స్టేషన్స్, ఒక సర్కిల్ ఆఫీస్ (భూత్పూర్ పిఎస్, మహ బూబ్నగర్ వన్ టౌన్ పిఎస్, మహమ్మదాబాద్ పిఎస్, జడ్చర్ల రూరల్ సర్కిల్) ఎస్ హెచ్ఓలకు, సీఐకి సీసీటీఎన్ ఎస్ ఆపరేటర్ లకి ఎస్పీ గారి చేతుల మీదుగా నగదు బహుమతి అందజేశారు. ఈ సమావేశంలో డీఎస్పీలు మహేష్, జి.వి. రమణ రెడ్డి, ఆదినారాయణ, మధు, లక్ష్మణ్, శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్లు, రిజర్వు ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

- సర్పంచ్ సుమతమ్మ గోపాల్ రెడ్డి



మిడ్జిల్ : ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకొని చదువుకుంటే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని సర్పంచ్ సుమాతమ్మ గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మసుగుండ్లపల్లి పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులే తోటి విద్యార్థులకు విద్యాబోధన వేశారు. అనంతరం సుమాతమ్మ గోపాల్ రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వ బడుల బలోపేతానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించినట్టే భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ఎదగడానికి కష్టంతో అనుకోకుండా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు విద్యార్థులు చేరుకుంటారని సూచించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు రాజేష్ ఉన్నారు.

అనారోగ్యంతో ఏఆర్ డీఎస్పీ మృతి

నవ తెలంగాణ -కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో బాల్ రెడ్డి ఏ ఆర్ డిఎస్పి నాగర్ కర్నూల్ జిల్లా గవర్నమెంట్ హాస్పిటల్లో ఊపిరితిత్తుల సమస్య కారణంగా చికిత్స కోసం అడ్మిట్ అయ్యారు. చికిత్స పొందుతూ సాయంత్రం 4.30 గంటలకు చనిపోయారు.నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ కే మనోహర్, అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ జిల్లా గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లి వాళ్ళ ఫ్యామిలీ సభ్యులను పరామర్శించారు.

మహబూబ్ నగర్ కు మరో మణిహారం

- భూత్పూర్- చించోలి హైవే పనులు ప్రారంభం
- మంత్రి శ్రీనివాస్ గౌడ్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



టీడీగుట్ట, వీరన్నపేట మీదుగా నిర్మించనున్న మరో నూతన బైపాస్ మహబూబ్ నగర్ కు మణిహారంగా మారనుందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. భూత్పూర్ నుంచి కోస్గి మీదుగా చించోలి వరకు నిర్మించే హైవే పనుల భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వీరన్నపేట, టీడీగుట్ట మీదుగా నిర్మించే బైపాస్ వల్ల మహబూబ్ నగర్ పట్టణానికి రోడ్డు కనెక్టివిటీ మరింత విస్తృతం అవుతుందని మంత్రి పేర్కొన్నారు. చించోలి హైవేలో భాగంగా... భూత్పూర్ నుంచి మహబూబ్ నగర్ పట్టణంలో బైపాస్ రోడ్డు నిర్మాణం సహా కోస్గి సమీపంలోని దుద్యాల గేట్ వరకు సుమారు 60 కి.మీ రోడ్డు నిర్మాణ పనులను రూ. 475.74 కోట్ల వ్యయంతో చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. చించోలి హైవే నిర్మాణం వల్ల ముంబై వెళ్లేందుకు సుమారు 90 కి.మీ దూరం తగ్గుతుందని తెలిపారు. కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఏపీ, మహారాష్ట్ర వాహనాలు చించోలి హైవే మీదుగా వెళ్లడం వల్ల ఈ ప్రాంత అభివృద్ధికి మరింత అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ హైవే నిర్మించాలని ప్రజలు ఎవరూ కోరలేదని... జిల్లా అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని తామే ప్రతిపాదించినట్లు ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో మాట్లాడి ఈ హైవే మంజూరీ చేయించారన్నారు. ఈ రోడ్డు నిర్మించేందుకు ఈ ప్రాంతంతో బంధుత్వం ఉన్న కేంద్ర ఉపరితల రవాణా శాఖకు చెందిన ఓ అధికారి సహకారం కూడా ఉందని ఆయన అన్నారు. కనీసం ఆరుసార్లు వ్యక్తిగతంగా ఢిల్లీకి వెళ్లి రోడ్డు తీసుకు వచ్చామని వివరించారు. ఈ నెలాఖరులో ఐటీ టవర్ ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, రోడ్డు నిర్మాణ సంస్థ ఎస్ఆర్‌సిసి ఎండి రాము, జిఎం దివాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అదానీ ఆర్థిక అవకతవకలపై జేపీసీ విచారణ చెయ్యాలి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జిఎంఆర్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



భారతదేశంలో ఆదాని ఆర్థిక అవకాతవకలపై జేపీసీ విచారణ జరిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి న్యూ టౌన్ ఎస్బిఐ బ్యాంక్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలను, సామాన్యులను దోచి అదానీని పెంచి పోషిస్తున్న మోడీ సర్కారు పై వారు మండి పడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా, నిబంధనలు మర్చి ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ కి ధారాదత్తం చేసిన మోడీ సర్కారని వారు ఆరోపించారు. ప్రపంచ చరిత్రలో అతిపెద్ద కార్పొరేట్ స్కాం కు పాల్పడ్డ అదానీని ప్రశ్నించడానికి సీబీఐ, ఈడి, సెబీ ఎందుకు జంకుతున్నాయని వారు ప్రశ్నిం చారు. అదానీ గ్రూపు చట్టాలను, నిబంధనలను ఉల్లంఘిస్తున్నా చర్యలు తీసుకోకపోవడంపై ఎక్కడికక్కడ ప్రజలు నిరసన వ్యక్తం వారు పిలుపునిచ్చారు. అదానీ గ్రూప్ కంపెనీల్లో మారిషస్ నుంచి వచ్చిన 6.9 బిలియన్ డాలర్లు సుమారుగా రూ.56వేల కోట్లు పెట్టుబడులపై సెబీ ఎందుకు విచారణ చేయటం లేదన్నారు.విచారణ చేయడానికి సెబీ ఎందుకు భయపడుతుందని, సెబీని ఎవరు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు.2014 లో బిజెపి ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుండి ప్రైవేటీకరణ పేరుతో ఆదానీ కోసం నిబంధనలను పక్కన పెట్టి ఎయిర్పోర్ట్‌లు, ఓడరేవులు, పెద్ద పెద్ద ప్రభుత్వ రంగ సంస్థలను, మొత్తంగా దేశాన్ని ఆదానీకి తాకట్టు పెట్టారని, బిజెపిపై తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబెదుల్లా కొత్వాల్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్,జిల్లా అధ్యక్షుడు రాములు యాదవ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సాయిబాబా, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, జిల్లా కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బెనహర్, టీపీసీసీ మైనార్టీ కార్యదర్శి పిర్ మహమ్మద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జె. చంద్రశేఖర్,పట్టణ, మండలాల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలకు అండగా షీ టీమ్ పోలీసులు

నవతెలంగాణ మక్తల్

మహిళలకు అండగా షీ టీమ్ పోలీసులు సుధా మాధురి అన్నారు. నారాయణపేట జిల్లా ఎస్పీ శ్రీ ఎన్ వెంకటేశ్వర్లు గారి ఆదేశాల మేరకు మక్తల్ మండలంలోని మహాత్మ జ్యోతిరావు బాపులే స్కూల్‌లో, మంతన్‌గౌడ్ గ్రామంలోనీ హైస్కూల్లో షి టీమ్ ఇంచార్జీ సుధ మాధురి ఆధ్వర్యంలో షి టీమ్ పోలీసులు విద్యార్థినిలకు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్,అమ్మాయిలను వేధింపులు, చదువుపై శ్రద్ధ, గోల్ సెట్టింగ్, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనార్థాలు మొదలగు విషయాలపై అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ స్కూల్లో, కాలేజీలలో, బస్టాప్‌లో,నిర్మానుష్య ప్రాంతాల్లో అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురిచేసినట్లా అయితే వెంటనే జిల్లా షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 7901022492 లేదా డయల్ 100 కాల్ చేసి పోలీసువారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే అమ్మాయిలని ఎవరైనా వేధింపులకు గురి చేసిన ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేసినట్లు అయితే వెంటనే షి టీం పోలీసులకు ధైర్యంగా ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని అని సూచించారు. చాలామంది విద్యార్థులు నిరుపేద కుటుంబం నుంచి వచ్చి ప్రభుత్వ పాఠశాలలో చదివి మేధావులైన వారు ఈ రోజు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నత స్థితిలో ఉన్నారని తెలిపారు. ఉన్నత ఆశయాలు చదువులో ముందంజ సమాజంలో రేపు గొప్ప పౌరులుగా తీర్చి దిద్దడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం స్కూల్ ఆవరణ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కొస్గి ఎస్సై శ్రీనివాసులు, హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, షి టీం పోలీసులు బాల్ రాజ్, లయక్ పాల్గొన్నారు.

దేవాలయ అభివృద్ధికి చేయూత

వెల్దండ: మండల పరిధిలోని రాఘాయిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోశమ్మ దేవాలయ అభివృద్ధి కోసం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, చౌదర్‌పల్లి ఎంపీటీసీ సభ్యులు మోతిలాల్ నాయక్ చేయూతనందించారు. శుక్రవారం దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులకు మోతిలాల్ నాయక్ రూ. 51 వేలు మాజీ సర్పంచ్ రామచంద్రయ్య రూ. 10 వేలు అందజేశారు. కార్యక్రమంలో బండ బుచ్చిరెడ్డి,గోపాల్ నాయక్, వెంకటయ్య, బాల్ రాజు, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు

ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి

వెల్దండ : మండల కేంద్రంలో శుక్రవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రి బాయి పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.పేద ప్రజలకు ఆమె చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ మొక్తాల శేఖర్, మత్స్య కార సొసైటి అధ్యక్షులు కేసారపు వెంకటయ్య, ముదిరాజ్ సంగం మండల అధ్యక్షుడు బాధపెల్లి మల్లేష్, నాయకులు బస్నమోన లింగం,కృష్ణ ముదిరాజ్, మాసుల బాలరాజు,అన్నేపు వెంకటేష్,ఎర్ర శీను, మండల యువజన అధ్యక్షుడు బొక్కల శీను,గ్రామ అధ్యక్షుడు పిల్లి దేవేందర్ బాలకృష్ణ,బాదేపెల్లి కొండల్, బొక్కల శేఖర్,పిల్లి శ్రీను,గంటల నర్సింహ్మ బొక్కల మల్లేష్,మాయిళ్ళ పారేష్,కటేమొని పాల్గొన్నారు.

మక్తల్ :మహాత్మ జ్యోతిరావు పూలే భార్య సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా వారికి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పోస్ట్ నర్సిములు, ప్రధాన కార్యదర్శి అనుగొండ విజయ్, సంఘం అధ్యక్షుడు జుట్ల శంకర్ ఉన్నారు. అదేవిధంగా బాబు జగ్జీవన్ రామ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు కాబోతున్న విగ్రహావిష్కరణ కరపత్రం బాబు జగ్జీవన్ చౌరస్తాలో విడుదల చేశారు. మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు గుడిసె వెంకటయ్య డా,,బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షుడు జుట్ల శంకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్ల శ్రీనివాసులు మాదిగ,జిల్లా అధ్యక్షుడు వాకిటి ఆంజనేయులు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పోస్ట్ నరసింహులు ప్రధాన కార్యదర్శి అనుగొండ విజయ్ ఉపాధ్యక్షులు అచ్చప్ప బందారి ఆనంద్,కుర్మయ్య,జుట్ల ఆనంద్ కోశాధికారి విబిషన్,సహాయ కార్యదర్శి సదిరే పల్లి దినేష్,అంబేద్కర్ యువజన సంఘం తాజా మాజీ అధ్యక్షుడు జె. నర్సిములు పాల్గొన్నారు.

అయిజ : అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో కొత్త బస్టాండ్ ప్రాంగణంలో సావిత్రిబాయి పూలే నూట 126వ వర్ధంతిని ప్రజా సంఘాల నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో అయిజ మండలం ప్రజా సంఘాల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

వెల్దండ : మండల పరిధిలోని గానుగట్టు తండాకు చెందిన అచ్చాలి అనే పేద వృద్ధురాలు అనారోగ్యం కారణం చేత శస్త్ర చికిత్స అనంతరం ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి శుక్రవారం పేదింటి అచ్చాలి మందుల ఖర్చుల నిమిత్తం 5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఫౌండేషన్ సభ్యుల ద్వారా అందజేసారు.ఈ కార్యక్రమంలో బక్క నాయక్, లోక్య,నర్య, తరుణ్ స్వామి,ఉప సర్పంచ్ రమేష్,రవి,తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

వనపర్తి రూరల్ : ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని డీఐఓ జాకీర్ హుస్సేన్ సూచించారు. శుక్రవారం జీజేసీ యూఎం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఐఓ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి జరగబోయే ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. విద్యార్థులు 8 గంటలలోపే పరీక్ష కేంద్రాల్లోకి చేరుకోవాలని, హాల్ టికెట్లను విధిగా తీసుకురావాలన్నారు. ఉదయం 9 తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించబడదని తెలిపారు. పరీక్ష కేంద్రాలను శానిటైజేషన్ చేసి శుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులకు ఆరోగ్యపరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా హెల్త్ అసిస్టెంట్లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పోలీసు అధికారులు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు , ఫ్లయింగ్ స్క్వాడ్ ,సిట్టింగ్స్ స్క్వాడ్, తాహసీల్దార్‌లు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తారని వివరించారు. పరీక్ష కేంద్రాలలోకి విద్యార్థులు ఇన్విజిలేటర్లు, స్టాఫ్ ,సెల్ ఫోన్లు తీసుకుని రాకూడదని ప్రకాశం శెట్టి, శ్రీనివాసులు తెలిపారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన



ఆత్మకూరు : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని వనపర్తి అడిషనల్ కలెక్టర్ డీ వేణుగోపాల్ శుక్రవారం పరిశీలించారు. సోమవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నా నేప థ్యంలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఆత్మకూరు, అమరచింత రెండు మండలాలకు కలిపి ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశా లలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. టీచర్ల ఎమ్మెల్సీ ఓటర్లు 92 మంది ఉన్నారు,వారిలో 39మంది స్త్రీలు, 53 మంది పురుషులు ఉన్నారు. ఈ కార్యక్ర మంలో తాహసీల్దార్ సింధుజ, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ,జూనియర్ అసి స్టెంట్లు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

పార్టీకి పట్టిన పీడ వదిలింది

- జిల్లా అధ్యక్షుడు మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్



వనపర్తి రూరల్ : చీడపురుగులు కొందరు పార్టీని వీడితే నష్టం కన్నా లాభమే ఎక్కువ అని .. వారు రాజీనామా చేయడం ద్వారా పార్టీకి పట్టిన పీడ వదిలిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చురుకుగా నమ్మకంగా ఉంటాడని కౌన్సిలర్ స్థాయి అభ్యర్థిని జెడ్పీగా అవకాశం ఇచ్చి గెలిపిస్తే ఇప్పుడు మంత్రిపై ఈ విధంగా మాట్లాడడం ఏమిటని ప్రశ్నించారు. పార్టీకి కాదు రాజీనామా చేసేది పదవికి రాజీనామా చేసి ప్రజల్లోకి వెళ్లి గెలవాలని అన్నారు. మీకు దమ్ముంటే ఏ పార్టీలో చేరుతారు ఎవరికి సపోర్ట్ చేస్తారో వెల్లడించాలని, పాత రాజకీయ నాయకుల ప్రోత్సాహంతో మీరు పని చేస్తున్నారని మాజీలు మీ వెనుక ఉండి ప్రోత్సహిస్తున్న విషయం మాకు తెలుసు అని అన్నారు. గత పార్టీలో కూడా ఇలాగే చేశారని ఎక్కడ కూడా స్థిరంగా ఉండకుండా ఉంటున్నారని వీరికి జెండా, ఎజెండా సిద్ధాంతాలు లేవని, ఏ పార్టీ అధికారంలోకి వస్తే అక్కడికి వెళ్లే నాయకులు వారన్నారు. ఎంపీపీ మెగారెడ్డి గణపురం కాలువ గురించి మాట్లాడడం హాస్యాస్పదమని గణపురం కాలువలో మెగా రెడ్డికి సంబంధమే లేదని ఆ కాలువ కోసం రెయిన్బోలు మంత్రి తిరిగి పని చేశారని మిగతా వారిని పనిచేయించారని పేర్కొన్నారు. తెలంగాణ కోసం తెలంగాణ రాష్ట్ర సమితి జెండా కింద పనిచేసిన వ్యక్తి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అని సర్పంచ్ స్థాయి వ్యక్తిని ఎంపీపీలను చేశారని మీ వ్యక్తిగత అవసరాల కోసం బీఆర్ఎస్ పార్టీని బదనం చేస్తున్నారని అన్నారు. కాలువ తవ్విన కాంట్రాక్టర్ నేనే వనపర్తికి నీళ్లు తెచ్చాను అంటున్నాడని ఇది పెళ్లికి భజంత్రీ వాయించడానికి వచ్చిన వ్యక్తి పెళ్లి నేనే చేశాను అన్నట్లుగా ఉందని అసంతృప్త నేతలు చీకటి రాజకీయాలు మానుకోవాలని అన్నారు. జెడ్పీ వైస్ చైర్మన్ బాపస్ గౌడ్ మాట్లాడుతూ గతంలో హోదాలు లేనివారు రాజీనామా చేసే వారని ఇప్పుడు హోదాలో ఉండి వ్యక్తిగత కారణాలవల్ల దూషించి రాజీనామాలు చేయడం తగదని అన్నారు. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో మంత్రి జెడ్పీ చైర్మన్ ను ప్రశ్నించలేదని ఆయనకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని పేర్కొన్నారు. గతంలో రెండు,మూడు సార్లు మంత్రిని వ్యతిరేకించారని మిగతా జెడ్పీటీసీలు నచ్చజెప్పడంతో తప్పిందని ఇంకోసారి ఈ విధంగా కాకుండా చూసుకుంటానని అన్నారని వివరించారు. గతంలో ఆరోగ్య శాఖ నిధులు 33 జిల్లాలకు వచ్చాయని, మంత్రి ఏ శాఖ వారికి కేటాయించాలని మంత్రి అన్నదానికి జెడ్పీ చైర్మన్ మంత్రి మీద అరిచారని గుర్తు చేశారు. ఎంపీపీ కృష్ణా నాయక్ మాట్లాడుతూ మన మంత్రి మూడు నెలలకు ఒకసారి సమావేశాలు పెట్టుకున్నని మీ ప్రాంతానికి ఏమి కావాలో మాకు చెప్పండి అని మీ ప్రాంతానికి ఏ అవసరాలను ఉన్నాయో నాకు తెలిపితే నేను సమస్యను పరిష్కారం చేస్తానని మంత్రి అన్నారని గుర్తు చేశారు. 2001 నుంచి ప్లానింగ్ బోర్డు చైర్మన్గా ఉండి కూడా నియోజకవర్గానికి కృషి చేశారని అన్నారు. 35 సంవత్సరాల తర్వాత గడప సముద్రానికి నీళ్లు తెచ్చిన ఘనత ఆయనకే చెందుతుందని అన్నారు.

చలో ఢిల్లీ కార్యక్రమాన్ని..
జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ



నవ తెలంగాణ - వనపర్తి

కార్మికులకు వ్యతిరేకంగా కేంద్రప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ ఏప్రిల్ 5న చేపట్టనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ కార్మికులను కోరారు. సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో కేంద్రబీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ వనపర్తి మండలంలోని చిట్యాల, చినగుంటపల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరచారి మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. కార్మికులకు ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం.. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ చట్టానికి నిధులు పెంచాలన్నారు. ఉపాధి కూలీలకు సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలని, రోజు కూలి రూ.600 చెల్లించాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంతాలకు ఉపాధి హామీ పథకాన్ని వర్తింపజేయాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని సూచించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని పేర్కొన్నారు. వ్యవసాయ మార్కెట్లలో దళారీ వ్యవస్థను రద్దు చేయాలన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయాలన్నారు. పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలన్నారు. బడా కార్పొరేట్ సంస్థలకు రాయితీలను రద్దు చేయాలని తదితర డిమాండ్ల సాధనకు చలో ఢిల్లీ కార్యక్రమంలో లక్షలాది మంది కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కార్మికులు చిట్టెమ్మ, విజయ, రేణుక, జ్యోతి, వెంకటస్వామి, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

రైతులకు రుణమాఫీ చేయాలి

- జిల్లా కార్యదర్శి పరమేశ్వరచారి



వనపర్తి : రాష్ట్రంలో సాధారణ ఎన్నికల సందర్భంగా సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు.. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరచారి డిమాండ్ చేశారు. శుక్రవారం వనపర్తి జిల్లా రైతు సంఘం కార్యదర్శి ఆధ్వర్యంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు లక్ష రుణమాఫీ చేస్తానన్న హామీ ఇప్పటివరకు చేయలేదన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో రూ.90 వేల వరకు రుణమాఫీ చేస్తామనడం దారుణమన్నారు. సీఎం రుణమాఫీ చేయిస్తారని రైతులు బ్యాంకుల్లో రెన్యువల్ చేయించుకోక అధిక వడ్డీలు బ్యాంకులకు చెల్లించుకోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. బ్యాంకులు రైతులకు అప్పులు ఇవ్వక ప్రైవేటువడ్డీ వ్యాపారస్తుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు తీసుకొని సరైన పంటలు పండక రైతులు దివాలా తీసే స్థితికి దారితీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇచ్చిన హామీ ప్రకారం.. ప్రకటించినప్పటి నుంచి లక్ష రూపాయలకు వడ్డీతో సహా బ్యాంకులకు చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు వెంకటయ్య రాములు, నారాయణ, శ్రీనివాసులు, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

వీపనగండ్ల : మండలంలోని కల్వరాల గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు బోధించారు. కలెక్టర్గా కళ్యాణి , డీఈఓ గా భారతి , హెచ్ఎం గా భావస్‌లతో పాటు 33 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. న్యాయ నిర్ణేతగా భానుచందర్ వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు , పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ రమేష్, సర్పంచ్ రఘునాథ్‌రెడ్డి, ఉపాధ్యాయులు శివుడు , అంజయ్ ,అలివేలు, శేఖర్ , షబ్బీర్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యాలలో .. మాజీ ఎమ్మెల్యే రావుల

వనపర్తి రూరల్ : వనపర్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వనపర్తి, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం వివిధ శుభ కార్యాల్లో పాల్గొన్నారు. వనపర్తి మునిసిపల్ మాజీ కౌన్సిలర్ రంగం సాయమ్మ మనవడు సురేష్ మీనాక్షి వివాహానికి హాజరై ఆ జంటను ఆశీర్వదించారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బీ.రాములు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డీ. అచ్యుత రామారావు, పి. సుధాకర్ నాయుడు , వనపర్తి మాజీ జెడ్పీటీసీ సభ్యులు ఏర్పుల వెంకటయ్య యాదవ్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జమీల్ , కానాయపల్లి మాజీ సర్పంచ్ పోతులపల్లి యాదయ్య సాగర్ , నాగర్ కర్నూల్ పార్లమెంటు టీడీపీ సంయుక్త కార్యదర్శి ఉమ్మడి జిల్లా కార్యదర్శి మహమ్మద్ దస్తగిర్, నందిమల్ల రమేష్, ఆటో యూనియన్ నాయకులు కొత్త గోల్ల శంకర్, తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

అంతర్‌రాష్ట్ర దొంగ అరెస్ట్



కొత్తకోట : కొత్తకోట పట్టణంలోని ప్రధాన కూడలీ వద్ద పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అనుమానంగా బుల్లెట్ వాహనంపై వెళ్తున్న వ్యక్తిని పట్టుకుని విచారించగా.. అతను ఒక లారీ, బుల్లెట్ వాహనాన్ని అపహరించిన ఆంధ్ర ప్రదేశ్‌కి చెందిన అంతర్ రాష్ట్ర ఘరానా దొంగ గంగాధర్ గా నిర్ధారించినట్లు కొత్తకోట సర్కిల్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సదరూ గంగాధర్ అనే వ్యక్తి గతంలో 2004 నుంచి 2006 వరకు అయిల్ ట్రాన్స్ ఫోర్ట్ వ్యాపారం నిర్వహించి నష్టాలు రాగా 2010 నుంచి చోరీలు చేయడం ప్రారంభించాడని తెలిపారు.కొత్తకోటలో లారీ, బుల్లెట్‌ను అపహరిం చినట్లు వివరించారు. గతంలో కూడా నంద్యాల తాడిపత్రి లో కేసులు నమోదైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏస్సై నాగశేఖర్ రెడ్డి , పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీసవేతనం చెల్లించాలి

- ప్రజాసంఘాల సదస్సులో నాయకులు



చిన్నంబావి : కార్మికులకు కనీసవేతనం రూ. 26వేలు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం రాజు , తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డీ బాల్‌రెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలో ప్రజా సంఘాల సదస్సుకు సీపీఎం మండల కార్యదర్శి రాజేందర్‌గౌడ్ అధ్యక్షతన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం రాజు , తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డీ బాల్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు.దేశంలో బీజేపీ రెండో సారీ అధికారంలో వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటీకరించి నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేకుండా చేశారని పేర్కొన్నారు.అసంఘటిత రంగం, ఔట్‌సోర్సింగ్, కాంటాక్టుపై పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు చెల్లిం చాలని అనేక దఫాలుగా ఆందోళనలు, పోరాటాలు చేసిన కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీ అమలుకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2022వరకే దేశమంతట గుడిసెల్లో నివాసం ఉంటున్న పేదలకు ఇల్లు నిర్మిస్తామన్న హామీ నీటి మూటలుగానే మిగిలిపోయిందన్నారు. పంటలకి గిట్టుబాటు ధర కోసం చట్టాన్ని తెస్తానని చెప్పి రెండేళ్ల గడుస్తున్నా చట్టం తీసుకురావడం లేదని వాపోయారు. దీంతో వ్యవసాయ కూలీలు తిరిగి వలస బాట పట్టాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు.దేశంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని ఎండగడుతూ గ్రామ గ్రామాన ఇంటింటికీ ప్రచారం చేస్తూ బీజేపీ మత, కులతత్వ విధానాలతో లౌకికతత్వానికి పెను ప్రమాదం ఏర్పడనుందని వివరించారు. మార్చి 12 నుంచి చిన్నంబావి మండలంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగ డుతూ ఏప్రిల్ 5న చేపట్టనున్న చలో ఢిల్లీ కార్యక్ర మాన్ని విజయ వంతం చేయాలన్నారు.ఈ కార్యక మంలో సీఐటీ యూ మండల కన్వీనర్ ఎం వెంకటేష్, ఎస్ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఆది, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వెంకటస్వామి, అంగన్వాడీ యూ నియన్ మండల అధ్యక్షురాలు గోవిందమ్మ , హమాలీ సంఘం అధ్యక్షులు దర్గాస్వామి కురుమూర్తి , శ్రీను, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకుల నియామకానికి..
దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ మహిళ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. సురేష్ తెలిపారు డిగ్రీ కళాశాల కో బీఎడ్ నందు ఒకటి వాణిజ్యం, ఒకటి కంప్యూటర్స్ ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో ఒకటి వృక్షశాస్త్రం , ఆత్మకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒకటి ఆంగ్లం,ఒకటి వాణిజ్యం ఖాళీ పోస్టులు ఉన్నాయని వివరించారు. సంబంధిత సబ్జెక్టులలో 55శాతం మార్కులు కలిగి ఉండా లన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులు కలిగి ఉండాలని సూ చించారు. సంబంధిత సబ్జెక్టులలో పీహెచ్‌డీ లేదా నెట్ /సెట్ విద్యార్హత కల్గిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు పత్రాలను ఆయా కళాశాలలో మార్చి16సాయంత్రం ఐదు గంటల లోపు చెల్లించాలన్నారు. మార్చి 17న ఉదయం 10గంటలకు ప్రభుత్వ డిగ్రీ కళా శాల కో-ఎడ్‌లోఇంటర్వ్యూ, డెమోలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

ఎనిమిదోవార్డులో.. ‘ కంటివెలుగు’



ఆత్మకూరు : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టబడిన కంటివెలుగు కార్యక్రమాన్ని పట్టణంలోని ఎనిమిదో వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ రమేష్, ఆరోగ్య సిబ్బంది సామ్రాజ్యలక్ష్మి, కంటి వైద్యులు, ఏ.ఎన్.ఏం.లు, ఆశా కార్యకర్తలు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ , వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత



ఆత్మకూరు : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పదో వార్డు కు చెందిన ప్రశాంతి, చంద్రమ్మలకు మంజూరైన రూ. 76 వేల సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు.మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహ న్‌రెడ్డి ఆదేశాల మేరకు.. లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ గాయత్రి,భాస్కర్‌రెడ్డి , బీఆర్ఎస్ నాయకులు రవికుమార్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ రామకృష్ణ, మాజీ వార్డ్ మెంబర్ గడ్డమీద శ్రీనివాసులు , మోసిన్, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నూతన కేర్ ఫార్మసీ ప్రారంభం



ఆత్మకూరు : పట్టణంలో గాంధీచౌక్ సమీపంలో సంతబజార్‌లో నూతన కేర్ ఫార్మసీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ , గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్ ,మున్సిపల్ కౌన్సిలర్ రామకృష్ణ ,బిఆర్ఎస్ నాయకులు రవికుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

హర్షవర్ధన్‌రెడ్డిని గెలిపించాలి : కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

వీపనగండ్ల : మహబూబ్‌నగర్ - హైదరాబాద్ - రంగారెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి హర్షవర్ధన్‌రెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోదాల బీరయ్య యాదవ్ కోరారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీఆధ్వర్యంలో మండలంలోని తూముకుంట బొల్లారం వీపనగండ్ల కల్వరాల్ల గోవర్ధనగిరి గ్రామాల్లోని ఉన్నత పాఠశాలలో ప్రచారం చేశారు. ఈ సంద ర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి హర్షవర్ధన్‌రెడ్డిని గెలిపిస్తే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కాం"మవుతా యన్నారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, వీపనగండ్ల గ్రామ అధ్యక్షుడు నక్క విష్ణు , నాయకులు సుబ్రహ్మణ్యం ,ఆంజ నే యులు వెంకటస్వామి, బుజ్జన్న, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పింఛన్‌లు అందించాలి

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లాలో వికలాంగులు, వృద్ధులకు ఆసరా పింఛన్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని వికలాంగుల సంఘం అధ్యక్షులు గంధం లక్ష్మయ్య, వికలాంగులు కోరారు. గ్రామాల్లో పోస్టాఫీసుల ద్వారా పింఛన్లు అందుతున్నాయని పేర్కొన్నారు. బ్యాంకులద్వారా పింఛన్లు రావడంలేదని తెలిపారు. అధికా రులు రెగ్యులర్‌గా బ్యాంకులకు జాబితా పంపడం లేదని అధికారులపై చర్య లు తీసుకుని, ఇకనైనా పింఛన్‌లు రెగ్యులర్‌గా ఇవ్వాలని కోరారు. జిల్లా కలె క్టర్ స్పందించి వృద్ధులకు, వికలాంగులకు ,ఆసరా పింఛన్లు ఇప్పించా ల న్నారు. కార్యక్రమంలోశ్రీనివాసులు,చంద్రశేఖర్, అన్నపూర్ణ పాల్గొన్నారు.

మన ఊరు - మనబడి పనులు పూర్తి చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



వనపర్తిలో..

నవతెలంగాణ - వనపర్తి : మార్చి చివరి నాటికి మన ఊరు, మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలలోని పనులు పూర్తి చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. శుక్రవారం ఐ డి ఓ సి కాన్ఫరెన్స్ హాల్లో మన ఊరు, మనబడి కార్యక్రమం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 56 పాఠశాలలలో సిసి రోడ్ పనులు, కాంపౌండ్ వాల్, కిచెన్ షెడ్లు, ఫ్లోరింగ్ లెవెల్, టాయిలెట్స్ వంటి పనులన్నీ ఈ నెలాఖరునాటికి పూర్తి చేయాలన్నారు. పూర్తయిన పాఠశాలలో పెయింటింగ్ పనులు 20 లోపు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో శ్రవణ్ కుమార్, డీఈవో రవీందర్ , డీఆర్‌డీఏ నరసింహులు, పీఆర్ఈ ఈ,మల్లయ్య ఇంజినీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పది విద్యార్థులకు ప్రేరణ తరగతులు దోహదం

పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు ఎంతో దోహదపడతాయని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. శుక్రవారం షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ, సహాయ షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ ఆద్వర్యంలో 10 వ తరగతికి చెందిన జంగిడిపురం ఎస్సీ వసతిగృహం లో విద్యార్థులకు ప్రేరణ తరగతులను నిర్వహించారు. ఈ ప్రేరణా తరగతులను జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి వసతి గృహ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ప్రేరణ తరగతులలో మోటివేషనల్ స్పీకర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు చేస్తారని తెలిపారు. విద్యార్థులు పరీక్షల ప్రిపరేషన్‌లో భాగంగా భయాన్ని వదిలి సబ్జెక్టుపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. షెడ్యూల్డు కులముల అభివృద్ధి శాఖ అధికారిణి నుశిత, వసతిగృహ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు వివిధ సబ్జెక్టులపై నిపుణులు మాట్లాడారు.

ప్రేరణ తరగతులను సద్వినియోగం చేసుకోండి : డీఈఓ

కొత్తకోట : ప్రేరణ తరగతులను పదో తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాధికారి రవీందర్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు.. కొత్తకోట సాంఘిక సంక్షేమ వసతి గృహంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పదో తరగతి వసతి గృహ విద్యార్థులకు ప్రేరణ తరగతుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంతో చదివితేనే మంచి ఉత్తీర్ణత సాధిస్తారని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణయ్య, వసతి గృహ సంక్షేమ అధికారులు సంతోష్, బెనర్జీ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.




వనపర్తిలో..



కొత్తకోటలో..

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు



వనపర్తి రూరల్ : ఎమ్మెల్సీ ఎన్నికలు ముగియగానే పదోన్నతులు, బదిలీల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వనపర్తి జిల్లా అధ్యక్షులు పీ. బాలచెన్నయ్య, ప్రధాన కార్యదర్శి గంధందాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం వనపర్తి జిల్లాలోని ఘణపురం, పెద్దమందడి మండలాల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలోని ఉపాధ్యాయులను కలిసి వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 8 సం.లుగా ఉపాధ్యాయులకు పదోన్నతులు 5 సంవత్సరాలుగా బదిలీలు లేవని తద్వారా విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం జోక్యం చేసుకొని పదోన్నతుల ప్రక్రియను పున:ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. పండిత, పీఈటీ పోస్టులకు, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ లను మంజూరు చేసి ఈ షెడ్యూల్లోనే పదోన్నతులు కల్పించాలని కోరారు. 317 బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. సీపీఎస్ రద్దు చేయాల కోరారు. తమ సంఘం తెలంగాణ కొరకు ఏర్పడిన సంఘమని, ఉద్యమ సమయంలో సమైక్యవాదాన్ని వీడి తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించినదని గుర్తు చేశారు. రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు దేవన్న మల్లారెడ్డి ఎన్నికల్లో ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నారని వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

హర్షవర్ధన్ రెడ్డిని గెలిపించండి

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సయ్య యాదవ్



నవ తెలంగాణ -అచ్చంపేట

మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ బలపరిచిన హర్షవర్ధన్ రెడ్డికి మొదటికి ఓటువేసి గెలిపించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరసయ్య యాదవ్ విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని నడింపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ప్రచారం చేశారు. కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుచ్చి రాములు, రిటైర్డ్ టీచర్ భరత్, యూత్ కాంగ్రెస్ తాలూకా ఉపాధ్యక్షుడు నరేష్‌యాదవ్, గౌస్‌పాషా, విశ్వేశ్వరచారి, బిట్టు, గిరి, భారత్, గణేష్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

అంగన్వాడీ టీచర్లకు ప్లే స్కూల్ శిక్షణ

నవతెలంగాణ -అచ్చంపేట

పట్టణంలోని పల్కపల్లి రోడ్‌లో అంగన్వాడీలో ఏ గ్రేడు యాక్టివ్ టీచర్స్‌లకు ప్లే స్కూల్ శిక్షణ ఇచ్చారు. సూపర్వైజర్ విజయ, మనెమ్మ, సువర్ణ, సునీతరాజేంద్ర, రాధిక టీఎల్‌ఎం టీచింగ్, లర్నింగ్ మెటీరియల్ తయారు చేసి నెలవారి అంశాలు టైం టేబుల్ ప్రకారం 9 గంటల నుండి 5 గంటల వరకు నేర్పించడం జరుగుతుందన్నారు. సీడీపీవో దమయంతి, ఏసీడీ పీవో మానిటరింగ్ చేశారు. ప్రదీప్ పోషణ అభియాన్‌లో పాల్గొన్నారు. శిక్షణ అనంతరం స్కూల్ టీ ఎల్ ఎం ఉపయోగించి పిల్లల అభివృద్ధి స్థాయిలను ఇంకా మెరుగుపరచాలని సూచించారు. రాబోయే విద్యా సంవత్సరం అంగన్వాడీ సెంటర్‌లో పిల్లలు 3-6 సంవత్సరాల పిల్లలకు ఎల్ కె జి,యూ కె జ్నే నేర్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని దమయంతి తెలిపారు.

ఈ నెల 13న ప్రజావాణి రద్దు

నవ తెలంగాణ -కందనూలు

ప్రతి సోమవారం ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 13న నిర్వహించే ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ పి ఉదయ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఈ నెల 13న నిర్వహించాల్సిన ప్రజావాణిరద్దు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల పోలింగ్ నిర్వహణలో జిల్లా యంత్రాంగం, అధికారులు నిమగ్నమైనందున రద్దు చేస్తున్నట్లుతెలిపారు. విషయాన్ని జిల్లాప్రజలు గమనించాలని సూచించారు.

నేడు సీపీఎం డివిజన్ విస్తృత సమావేశం

నవ తెలంగాణ -అచ్చంపేట

సిపిఎం పార్టీ అచ్చంపేట డివిజన్ విస్తృతస్థాయి సమావేశాన్ని శనివారం పట్టణంలోని టీఎన్జీవో భవనంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్. దేశానా యక్ శుక్రవారం తెలిపారు. ఈ విస్తృతస్థాయి సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, జరవుతున్నారని తెలిపారు. దేశ, రాష్ట్ర రాజకీయాలు చర్చ జరుగుతుందని తెలిపారు. డివిజన్ పరిధిలోని సీపీఎం నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు, అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

విద్యార్థులకు రాగి జావా పంపిణీ



నవతెలంగాణ- పెంట్లవెల్లి

మండల పరిధిలోని కొండూరు ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ బెంగళూరు వారి మాదాసుధన్ సాయి ట్రస్ట్ వారి సహకారంతో అన్నపూర్ణట్రస్ట్ జిల్లాఇన్చార్జ్ అల్వాల అర్జునగౌడ్ మండలంలోని మొత్తం 13 పాఠశాలలు 985 మంది విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా రాగిజావాను పంపిణీచేశారు. ఈ సందర్భంగా కొండూరు సర్పంచ్ నల్లబోతుల గోపాలు, పాఠశాల చైర్మన్ ఎల్ల గౌడ్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. రాగి జావా వివిధ పోషక విలువలతో కూడిన కార్బోహైడ్రేట్స్, ప్రో టీన్స్, విటమిన్స్, మినరల్స్‌తో కలిపి తయారుచేసిన పౌడర్‌ను విద్యార్థులకు అంద జేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుని వాణి, కొండూ రు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, శివకుమార్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, షహీన్ బేగం, రేవతి, అరుణ, యాదగిరి, కురుమయ్య, డీలర్ కురుమయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంగ్లీష్ పదాల పోటీలలో విద్యార్థికి రెండో బహుమతి

నవతెలంగాణ -తాడూర్

రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ పదాల పోటీలలో అంతారం యూపీఎస్ విద్యార్థికి రెండో బహుమతి లభించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేష గిరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్లాస్మేట్ క్లబ్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఇంగ్లీష్ పదాల పోటీలలో ఏడోతరగతి చదువుతున్న అభిలాష్ అనే తమ పాఠశాల విద్యార్థికి రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి రావడం హర్షణీయమన్నారు. రాష్ట్ర ద్వితీయస్థాయి బహుమతి సాధించినందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థిని అభినందించారు.

అభ్యర్థి భుజంగరావును గెలిపించండి

నవతెలంగాణ - తిమ్మాజీపేట

ఎస్టీయూ అభ్యర్థి భుజంగరావు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిం చాలని ఎస్టియు జిల్లా నాయకులు శ్రీనివాస్ ఉపాధ్యాయులను విజ్ఞప్తి చేశా రు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేజీబీవీ, జూనియ ర్‌కాలేజ్, పోద్దిరెడ్డిపల్లి, గోరింటా, మారేపల్లి, పాఠశాలలను సందర్శించి భుజంగరావుకు మద్దతుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఉపా ధ్యాయులను ద్దేశించి ఆయన మాట్లాడారు.. ఓటు తమకున్న వజ్రాయుధం వంటి ఓటుతోనే తలుచుకుంటేనే సాధ్యపడుతుందని మార్పు శాసన మండలి చట్టసభకు ప్రశ్నించే గొంతుక భుజంగరావు చట్టసభకు పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర నాయకులు భోజరాజు, మండల నాయకులు ఉన్నారు.

చట్టాలపై అవగాహన

నవతెలంగాణ -కందనూలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం పాలెంలో జిల్లా న్యాయసేవా అధికారసంస్థ నాగర్‌కర్నూల్ ఆధ్వర్యంలో మహిళ ఉద్యోగులకు మహిళల హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యకరమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి సబిత, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి హాజరై మహిళా ఉద్యోగులకు మహిళలు ఎదుర్కుంటున్న సమస్యలపై వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె. సుధాకర్‌లాల్ మహిళ దినోత్సవం సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి సబితను సన్మానించారు. ఈ కార్యమంలో డీప్యూటీ డీఎంహెచ్‌వో డా. వెంకట్ దాస్, ఎన్‌సీడీవో డా. కృష్ణ మోహన్, డీపీవో రెణయ్య, రెడ్‌క్రాస్ సెక్రెటరీ రమేష్‌రెడ్డి, జిల్లా యూత్‌రెడ్ క్రాస్ కన్వీనర్ డి. కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- కల్వకుర్తి

కల్వకుర్తి పట్టణానికి చెందిన అరుణ్ నిన్న రాత్రి వెల్దండ మండలం కొట్ర గేట్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ శుక్రవారం ఆస్పత్రిలో ఉన్న అరుణ్ మృతదేహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతుడి కుటుంబానికి రూ.21వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులో రోడ్డు ప్రమాదంలో అరుణ్ మృతి చెందడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనతోపాటు స్థానిక నాయకులు రామ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాములు, కౌన్సిలర్ ఏజాస్ రామకృష్ణ తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్

నవతెలంగాణ- కందనూలు

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు నియమించబడిన ప్రిసైడింగ్ సహాయ ప్రిసైడింగ్ అధికారులు, మైక్రోఅబ్జర్వర్లు ఏలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఎన్నికలను నిర్వహించాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్ ఆదేశించారు. మహబూబ్ నగర్ -రంగారెడ్డి హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ మరియు మైక్రో అబ్జర్వ్ అధికారులకు నాగర్ కర్నూల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికలకు నియమించబడిన పిఓ, ఏపీవోలు బ్యాలెట్ ద్వారా నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని, ఇందుకుగాను ఎన్నికల కమిషన్ నుంచి ఎప్పటికప్పుడు వచ్చే ఆదేశాలను క్షుణ్ణంగా చదవాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారు లపై ఎక్కువగా బాధ్యత ఉన్నప్పటికీ, సహాయ ప్రిసైడింగ్ అధికారి సైతం అన్ని అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఏదైనా కారణం చేత ప్రిసైడింగ్ అధికారి ఎన్నికలు నిర్వహించలేనప్పుడు సహాయ ప్రిసైడింగ్ అధికారి కూడా ఎన్నికలు నిర్వహించే విధంగా సంసిద్ధంగా ఉండాలన్నారు. రెగ్యూలర్ ఎన్నికల మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికలను నిర్వహించాలని, ముందుగా ఎన్నికల సందర్భంగా చేయాల్సినవి, చేయకూడని అంశాలను బాగా తెలుసుకోవాలని సూచించారు. జిల్లాలో 14 పోలింగ్ స్టేషన్స్ ఉన్నాయి, 1822 మంది ఓటర్లు ఉన్నారు ఇందులో పురుషులు 1169 మంది, పురుషులు 653 మంది ఓటర్లు తెలిపారు. ఏదైనా అంశం తెలియనట్లైనా, సందిగ్ధం ఉన్నట్లయితే ఎలాంటి సంకోచం లేకుండా ముందుగానే అలాంటి విషయాలను అడిగి తెలుసుకోవాలని, ప్రతి విషయాన్ని ఒకటికి రెండు సార్లు సరిచూసుకొని ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. 13న ఉదయం ఏడు గంటలకు అన్ని అంశాలతో సిద్ధంగా ఉండాలన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, సాయంత్రం నాలుగు గంటల లోపు క్యూలో ఉన్నవారికి టోకెన్లు అందజేయాలన్నారు. ప్రతి అంశాన్ని ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. బ్యాలెట్ బాక్స్ సిలువేవి విధానం తదితర అంశాలను క్షుణ్ణంగా అదనపు కలెక్టర్ ఎన్నికలు నిర్వహించే అధికారులకు వివరించారు. ఈ నెల 12న నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుంచి ఎన్నికల సామాగ్రిని అందజేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఎన్నికల అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వాహనాల్లో బందోబస్తు మధ్య హైదరాబాద్ తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని హైదరాబాద్‌లో ఎన్నికల సామాగ్రి అప్పగించాల్సి ఉంటుందన్నారు. ఏ విధమైన పొరపాట్లు లేకుండా సీలింగ్ విధానాన్ని నిర్వహించాలన్నారు. టెండర్ ఓట్లు చాలెంజ్ ఓట్లపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి మాస్టర్ ట్రైనర్స్ రాజశేఖర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, ఎన్నికల సూపరింటెండెంట్ రవికిరణ్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసులు, సంబంధిత అధికారులు హాజరైయ్యారు.



సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

- డీఈవో గోవిందరాజులు

నవ తెలంగాణ -కందనూలు

మహిళలకు సావిత్రిబాయి పూలే మహిళా ఉపాధ్యాయులు, ఉద్యోగస్తులకు దిక్సూచి అని డీఈవో గోవిందరాజులు అన్నారు. డీఈవో కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగస్తులను ఆయన శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు చదువుకుంటే కుటుంబం ఉన్నతస్థాయికి చేరుకుంటుందన్నారు. ఆమె స్ఫూర్తితోనే అంబేద్కర్ రిజర్వేషన్లు కల్పించారన్నారు. సావిత్రిబాయి పూలే సాధించిన విజయాలను గుర్తుచేసుకొని ఆశయాలను కొనసాగించాలని కోరారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో శుక్రవారం సావిత్రిబాయి పూలె వర్ధంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి బీసీసేన రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుపల్లి కృష్ణయదవ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాళ్ల నిరంజన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగస్తులు బాలిక విద్యాభివృద్ధి అధికారిణి సూర్య, చైతన్య, సీనియర్ అసిస్టెంట్ శైలజ, జూనియర్ అసిస్టెంట్ మౌనిక, సీఆర్‌పీ ప్రేమలత, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసచారి, జిల్లాఅధ్యక్షులు పిడికిళ్లశ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్‌గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుం భం మల్లేష్‌గౌడ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు నిరంజన్‌యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మూలింటి వెంకటేష్, కొట్రశ్రీనివాస్, చెన్నయ్య పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండలంలో స్థానిక గ్రంథాలయం వద్ద కెవిపిఎస్, మహిళా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం సావిత్రిబాయి పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి మహిళా సంఘం నాయకురాలు వసంత, అరుణ, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడు తూ.. సావిత్రిబాయి సమాజాన్ని జాగృతంచేసిన గొప్ప సంఘ సంస్కర్త అని ఆమె సేవలను కొనియా డారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు గోపాల్, రామకృష్ణ, రాముడు, ఈశ్వరయ్య, గీత కార్మిక సంఘం నాయకులు ఎల్లగౌడ్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి ఈశ్వర్, మురళి, లక్ష్మి, శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.



కందనూలులో..



పెంట్లవెల్లిలో..

పేద విద్యార్థులకు చేయూతనివ్వండి: ఎస్పీ



నవ తెలంగాణ -కందనూలు

నాగర్ కర్నూల్ పట్టణంలో సుఖ జీవన్ రెడ్డి గార్డెన్లో క్లాస్మేట్ క్లబ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆంగ్లపదజాల ఫైనల్ పరీక్షకు పదిజిల్లాల నుంచి విచ్చేసిన విద్యార్థులకు పరీక్ష నిర్వహించి గెలుపొందిన విజేతలకు ప్రభుత్వ పాఠశాల నుంచి 21మంది విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల నుంచి 21మంది విద్యార్థులకు 1,50,000 రూపాయల నగదును గెలుపొందిన విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతిభగల పేద విద్యార్థులను చేయూ తనిస్తున్న క్లాస్మేట్‌క్లబ్ కార్యక్రమాలను అభినందించారు. అన్నిదానాల కన్నా విద్యాదానం అతిముఖ్యమని సమాజంలో చదువుకోవడానికి సహకరించే సేవా తత్పరత గల వ్యక్తులు ఆర్థికంగా ఉన్నవారు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో క్లాస్మేట్‌క్లబ్ వ్యవస్థాపకులు వాసా రాఘవేందర్, రాష్ట్ర అధ్యక్షుడు దర్శి రాజ య్య, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వాస లక్ష్మి, జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌స్వామి, ప్రతినిధులు చంద్రమోహన్‌రెడ్డి, రమణకుమార్, సుబ్బయ్య, రాజేందర్‌రెడ్డి, ఎండీ ఖాజా, పరమేశ్వరయ్య, లక్ష్మి, నాగమణి, జ్యోతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

అటవీ భూములకు హక్కుపత్రాలివ్వాలి

కొల్లాపూర్: గిరిజనులు సాగు చేసుకుంటున్నా వారందరికీ హక్కుపత్రాలు ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్ శుక్రవారం తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో హనుమనాయక్‌కి వినతిపత్రం ఇచ్చా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొల్లాపూర్ నియోజకవర్గ కేంద్ర ంలో గిరిజనులు సాగుచేసుకుంటున్న అటవీ భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలని దశాబ్దాల నుంచి గిరిజనలు సాగుచేస్తూ అదే భూమిని నమ్ముకొని కుటుంబాలు పోషించుకుంటు తమ జీవనం కొనసాగిస్తున్నారు. ఎన్నికల హామీలో భాగంగా సాగుచేసుకుంటున్నా వారందరికీ హక్కు పత్రాలు ఇవ్వా లని ప్రభుత్వాలు మారిన ప్రజా ప్రతినిధులు మారిన ఎవరు వచ్చినా తమ హక్కు పత్రాలు ఇవ్వడం లేదని, గిరిజనుల తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. ఈ సారైనా ఆచరణలో నిరూపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటి కైనా ప్రభుత్వం స్పందించి గిరిజనులకు హక్కుపత్రాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం మండల ఉపా ధ్యక్షుడు ఎం భాషనాయక్, రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం

నవతెలంగాణ- తాడూరు

మండలంలోని యూపీఎస్ యాదిరెడ్డిపల్లి పాఠశాలలో శుక్రవారం స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా పావని, డీఈవోగా జి మీనాక్షి, ఎంఈవోగా నందిని, కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయురాలిగా మదిహలతోపాటు 38మంది పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహ రించి విధులు నిర్వర్తించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈవో భాస్కర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్ననాటి నుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలని సమయపాలన పాటించి పా ఠశాలకు హాజరు కావాలన్నారు. తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచిపేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. ప్రధానో పాధ్యా యులు అర్జున్, ఉపాధ్యాయ బృందం విష్ణుమూర్తి, తేజశ్రీ, రాధిక, మానసవీణ, ప్రదీప్ పాల్గొన్నారు.

బల్మూరు: మండల పరిధిలోని బాణాల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పా ఠశాలలో 22మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థు లకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, ఉపాధ్యాయులు శ్రీమతిసుశీల, లలితాభాయి, గోవింద్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఊరుకొండ : మండలంలోని శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు పలు అధికార పాత్రలు పోషించారు. డీఈవోగా సి.శర్మిక, డిప్యూటీ డీఈవోగా నవాజ్, ఆర్ జేడీగా విగ్నేష్, ఎంఈవోగా విజయదుర్గ, చైర్మన్‌గా నందిని, కరస్పాండెంట్‌గా సామల శ్రీజ, డైరెక్టర్‌గా ప్రణతి, వైస్ ప్రిన్సిపాల్‌గా తేజశ్రీ, ప్రిన్సిపాల్‌గా నవీన్ గౌరవప్రదమైన చక్కని వేషధారణతో పాత్రలు పోషించి ఆకట్టుకున్నారు. పాఠశాల డైరెక్టర్ సామల గీత, పాఠశాల ప్రిన్సిపాల్ తంగాచెన్, పాఠశాల ఉపద్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : మండలంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయంపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాటలను చక్కగా బోధించారు. ఎంఈవో శ్రీనివాసులు, సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్ ముఖ్యఅతిథులుగా హాజరై స్వయంపాలన దినోత్సవాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం జయలక్ష్మి, ఉపాధ్యాయులు శ్రీవాణి, లలిత, ప్రియా, వరలక్ష్మి ఉన్నారు.



తిమ్మాజిపేటలో..



ఊరుకొండలో..

15 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం

నవతెలంగాణ -కందనూలు

ఇంటర్ పరీక్షలు రాయబోయే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదని, ఒక్కనిమిషం ఆలస్యమైన పరీక్షా కేంద్రంలోనికి అనుమతి లేదని, జిల్లా ఇంటర్ పరీక్షల నిర్వహణ కమిటీ కన్వీనర్ జి.వెంకటరమణ అన్నారు. 2022-23 విద్యా సంవత్సరం వార్షిక పరీక్షలు మార్చి 15వ, తేదీ నుండి ప్రారంభమవుతున్న నేపథ్యంలో పరీక్ష కేంద్రాల నిర్వాహకులైన చీఫ్ సూపరిం టెండెన్స్, డిపార్ట్మెంటల్ అధికారులకు, కస్టోడియన్లకు పరీక్షల నిర్వహణ అవగాహన సమావేశాన్ని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలురజూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఇంటర్ పరీక్షలు నిర్వహణ కమిటీ కన్వీనర్ జి.వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి పరీక్షా కేంద్రంలో మంచినీటి సౌకర్యం కల్పించి, మూత్రశాలల పరిశుద్ధత, గాలి వెలుతురు వచ్చేవిధంగా పరీక్షకేంద్రాల గదులను సిద్ధం చేసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాలు నిర్వహించు ప్రాంతాలలో 144 సెక్షన్ విధించబడునని మరియు జిరాక్స్ సెంటర్లు మూసివేయ బడుటకు సంబంధిత అధికారుల నుంచి ఆదేశాలు జారీ అయినట్లు తెలిపారు. జిల్లాలోని 31 పరీక్షా కేంద్రాలలో రెండు సెట్టింగ్స్ స్క్వాడ్ బృందాలు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు మరియు జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యుల నిరంతరం ఆకస్మిక తనిఖీలు ఉంటాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు,4 ప్రభుత్వ సెక్టార్ కళాశాలలు, 12 ప్రైవేటు జూనియర్ కళాశాలలలో పరీక్ష కేంద్రాలుగా గుర్తించామని, ప్రతి కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్ ఒక డిపార్ట్మెంటల్ అధికారిని నియమించామని తెలిపారు.జిల్లాలో మొదటి సంవత్సరం విద్యార్థులు 7112మంది, మరియు రెండో సంవత్సరం విద్యార్థులు 6191మంది వార్షిక పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని సీసీ కెమెరా పరిధిలోనే ప్రశ్న పత్రాలు ఓపెన్ చేయాలని మరియు జవాబు పత్రాలను సీసీ కెమెరా పరిధిలోనే బండిల్స్ సీజ్ చేయాలని తెలిపారు. ఏదైనా పరీక్ష కేంద్రంలో ఇన్విజిలేటర్స్ కొరత ఉన్నట్లయితే సంబంధిత మండల విద్యాధికారిని సంప్రదించాలన్నారు. పరీక్షాకేంద్రంలోనికి ఎటువంటి సెల్ఫోన్స్ , క్యాలిక్యులేటర్ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతి లేదనితెలిపారు. పరీక్ష ముగిసిన వెంటనేసంబంధిత పోస్టఆఫీస్‌లో స్పీడ్ పోస్ట్ ద్వారా జవాబుపత్రాలు పంపాలన్నారు. ఈ సమావేశంలో పరీక్షలు నిర్వహణ కమిటీ సభ్యులు ప్రిన్సిపాల్ డి.ప్రభాకర్ వర్ధన్ రెడ్డి, జూని యర్ లెక్చరర్ సైదులు, ఆయా పరీక్ష నిర్వహించిన సెంటర్ల అధికారులు ఉన్నారు.

బాధితుడికి పరామర్శ

నవతెలంగాణ- తాడూరు

హైదరాబాద్‌లోని ఏషియన్ హాస్పిటల్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నా మండలానికి చెందిన బెల్లే శివను డాక్టర్ మాజీ మంత్రినాగం జనార్ధన్‌రెడ్డి శుక్రవారం దవాఖానలో చికిత్స పొందుతున్న శివను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి, డాక్టర్లతో ప్రత్యేకంగా మాట్లాడి సురక్షితమైన అటువంటి వైద్య సేవలు అందించాలన్నారు. మాజీ డిప్యూటీ సర్పంచ్ అనుపటి సత్యం, హుస్సేన్ తదితరులు ఉన్నారు.

రైతులకు రుణమాఫీ చేయాలని ధర్నా

నవతెలంగాణ -బల్మూరు

రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట రైతులకు రుణమాఫీ చేయాలని ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దేశ్యనాయక్, జిల్లా నాయకులు శ్రీరాం, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్‌నాయక్, రైతులు బాలు, లక్ష్మణ్, కృష్ణ, వెంకట్‌రాం, సత్యనారి, బాల్నారి, బాలస్వామి, కృష్ణయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

తరగతి బోధన నైపుణ్యాలపై పరిశీలన

నవతెలంగాణ- పెంట్లవెల్లి

మండలంలోని జిల్లా పరిశీలన బృందం శుక్రవారం ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జటప్రోలు, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) పెంట్లవెల్లి, యూపీఎస్ మల్లేశ్వర పాఠశాలలను జిల్లా బృందం క్షుణ్ణంగా పరిశీలించారు. తరగతి బోధన నైపుణ్యం మరియు తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నైపుణ్యాలను రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు జిల్లా బృందం అధికారులు తొలిమెట్టు గురించి పలుసూచనలు చేశారు. పదోతరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, వారాంతపు పరీక్షలు నిర్వహణ రికార్డ్స్ మరియు సాయంత్రం స్నాక్స్ నిర్వహణ రికార్డులను పరిశీలించినట్లు బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల జీహెచ్‌ఎం శేఖర్‌గౌడ్, బాబురావు, నోడల్ ఆఫీసర్ బలరామకృష్ణారావు, క్లస్టర్ ఆఫీసర్ శ్రీనివాసులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

మిరప పంట పరిశీలన

నవతెలంగాణ- తాడూరు

మండలంలోని గుంతకోడూరులో మొహమ్మద్ బురాన్ అనే రైతు మిరప పంటను మండల వ్యవసాయ అధికారి శుక్రవారం సాయి రమేష్ కుమార్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పొలంలో జెమినీ వైరస్ సోకిన మొక్కలను తీసేసి బయట తగలబెట్టాలను రైతుకి సూ చించారు. అదేవిధంగా ఈ జెమిని వైరస్, తెల్లదోమ వల్ల వ్యాప్తి చెందు తుందని, నివారణ కోసం బసఫ్ సేఫనా అనే మందుని ఒక ఎకరాని కి 400 గ్రాములు లేదా ఇమిదాచేలోర్పిడ్ అనే మందుని పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విస్తీర్ణ అధికారి చంద్రప్రకాష్ పాల్గొన్నారు.

పాపన్నగారి మాణిక్ రెడ్డిని గెలిపించండి



పెంట్లవెల్లి : ఎమ్మెల్సీ అభ్యర్థి పాపన్నగారి మాణిక్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీఎస్‌యూటీఫ్ మండల అధ్యక్షుడు రమేష్ నాయక్ విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని కొండూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 13న జరగబోయే ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో, టీఎస్‌యూటీఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పాపన్నగారి మాణిక్‌రెడ్డికి ఓటువేసి గెలిపించాలని ప్రచారం చేస్తున్నా మన్నారు. విద్య రంగాన్ని కాపాడు కునేందుకు ఉపాధ్యాయుల సమస్యల పరి ష్కారానికి కృషిచేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్, ఉపాధ్యాయులు నాను, కోటయ్య, భాస్కర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

యాదవులు రాజకీయంగా ఎదగాలి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ

అచ్చంపేట: యాదవులు రాజకీయంగా ఎదిగి ఉన్నత స్థానంలో పదవులు చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఫంక్షన్‌హాల్‌లో యాదవులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే యాదవులకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయలని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసయ్య యాదవ్ డాక్టర్ వంశీ కృష్ణ ను శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యాదవ సంఘం నాయకులు కాశన్న యాదవ్, నరేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

అతిథి అధ్యాపకులకోసం దరఖాస్తుల ఆహ్వానం

కందనూలు: పట్టణంలోని తాత్కాలిక అతిథి అధ్యాపకుల నియామ కానికి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా నెల్లికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్సెస్ ప్రిన్సిపల్ కమర్ షాజహాన్ సుల్తాన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీలో వృక్షశాస్త్రం సబ్జెక్ట్ బోధించడానికి అభ్యర్థులు ధరఖాస్తు చెసుకోవాలని, ధరఖాస్తుకు అభ్యర్థులు ఎంఎస్సీ, బాటని పూర్తిచేసి ఉండి కనిష్ఠంగా 55శాతం మార్కులు కల్గి ఉండాలని తెలిపారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పాపన్న గారి మాణిక్ రెడ్డి గారిని గెలిపించాలి

నవతెలంగాణ - తిమ్మాజీపేట

ప్రభుత్వ విద్యారంగం పరిరక్షించ బడాలన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కావాలన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా ఉద్యమ నేత టీఎస్ యుటిఎఫ్ బలపర్చిన పాపన్న గారి మానిక్ రెడ్డిని టీఎస్ యుటిఎఫ్ తిమ్మాజీపేట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు ఎండి నజీర్ ఎం శ్రీనివాస్ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలో అన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు మోడల్ బ్యాలెట్ తో పాటు ఓటర్ స్లిప్ లు పంపిణీ చేసి అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానం సిపిఎస్ రద్దుకై ఉద్యమించాలని అందుకు మానిక్ రెడ్డి సరైన అభ్యర్థి అని వారు అన్నారు. కేజీబీవీ సిబ్బందిని, కాంట్రాక్టు లెక్టరర్స్ ని రెగ్యులరైజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. నిలిచిపోయిన బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు అన్ని పరిష్కారం కావాలంటే ఎమ్మెల్సీ గా మానిక్ రెడ్డి గారిని గెలిపించాలని వారు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.

చెన్నకేశవరెడ్డికి మద్దతుగా టీఆర్టీఎఫ్ ప్రచారం

నవతెలంగాణ- ఇటిక్యాల

మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలోని వివిధ పాఠశాలలో జిల్లా పరిషత్ పాఠశాల కస్తూర్బా పాఠశాల, గురుకుల పాఠశాలలో శుక్రవారం ఎమ్మెల్సీ అభ్యర్థి చెన్నకేశవరెడ్డి ఈ మద్దతు గా ప్రచారం చేశారు. ముఖ్య అతిథులుగా టీఆర్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కావలి అశోక్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారా నికి ఉమ్మడి పోరాటాలే శరణ్యమని కలిసికట్టుగా ముందుకు సాగడం ద్వారా సమస్యల పరిష్కారం పొందగలమని, రాష్ట్రంలో ఉపాధ్యాయ అధ్యాపక సంఘాల మద్దతుతో టీటీజేఏసీ బలపరిచిన పిఆర్టియుటీఎస్ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించడం సమస్యల పరిష్కారానికి దిక్సూచి అవుతుందని పేర్కొన్నారు. పండిత్ పీఈటీ ల పోస్టులో ఉన్నతీకరణ, బదిలీలు పదోన్నతులు వంటి సమస్యలు త్వరలోనే పరిష్కరించబడి ఈ వేసవి సెలవుల్లో ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీల ప్రకారం నిర్వహించుటకు ప్రభుత్వం చర్యలు చేపట్టడానికి కృషి చేస్తామని తెలిపారు. సిపిఎస్ విధానాన్ని రద్దు కొరకు ప్రభుత్వం పై ఒత్తిడి తేనున్నటు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రవికుమార్, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ పాల్గొన్నారు.

ఊట్కూర్ : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరంగా పని చేస్తున్న సంఘం పిఆర్టియు అని కొమరం భీమ్ మసిఫాబాద్ నుండి పి ఆర్ టి యు టి ఎస్ ప్రచార ఇంచార్జి ఉన్న ఆడే ప్రకాష్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలో ఎన్నికల మండలంలోని 7 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను, కేజీబీవీ పాఠశాలను,సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాల లో ప్రచారం నిర్వహించారు. టిఆర్టి యు టీఎస్ సత్తా గల సంఘం అని, మన సంఘం నుండి ఎమ్మెల్సీ పోటీ చేస్తున్న గుర్రం చిన్న కేశవరెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ ఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్, భాస్కర్, సుల్తానా, అనిల్ కుమార్, గోవర్ధన్, రవి, ఆనంద్, నర్సింహులు, అమర్నాథ్, ప్రేమకుమారి, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలో వస్తే 500 కే గ్యాస్

నవతెలంగాణ- మల్దకల్

కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే ప్రతి పేదవాడికి ఇల్లు కట్టుకోవడానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం, పెట్రోల్ , డీజిల్ నిత్యవసర వస్తువుల ధరలు తగ్గిస్తుందన్నారు. భారత్ జూడో యాత్రలో రాహుల్‌గాంధీ ఇచ్చిన సందేశాన్ని ప్రజలకు వివరించాలని ఉద్దేశంతో తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు భారత్ జూడోయాత్రలో భాగంగా అశోక్‌నగర్‌లో జిల్లా అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ హత్ సేహత్ జోడో అభియాన్ యాత్ర గురించి వివరించారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ అధికారంలో వస్తే హామీలను వివరిస్తూ ఈ యాత్ర కొనసాగింది. ఈ యాత్రలో మాజీ జెడ్పీటీసీ జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఉమాదేవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇసాక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్ జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ షేక్ జమాల్, ధరూర్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, జిల్లా ఎంఎస్‌యుఐ అధ్యక్షుడు వెంకటేష్, జిల్లా మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు కిఫాయత్, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇలియాస్, ఎస్సీసెల్ నాయకులు విజయ్‌కుమార్, జిల్లా జనరల్ సెక్రెటరీ అలెగ్జాండర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ మజీద్, జిల్లా సేవాదళ్ జనరల్ సెక్రెటరీ అడ్వకేట్ శివరాజ్, గద్వాల్ సోషల్ మీడియాకో కో-ఆర్డినేటర్ రంజిత్, రఘు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపించండి

నవ తెలంగాణ- ఊట్కూర్

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బలపరిచిన అభ్యర్థిగాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి శ్రీహరి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు భాగంగా శుక్రవారం మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థికి ఒక అవకాశం ఇవ్వాలని తమ హక్కులకోసం ఆయన నిరంతరంగా కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విగ్నేశ్వర్‌రెడ్డి, లింగం పాల్గొన్నారు.

ఫాసిజం ప్రమాదంలో భారతదేశం సదస్సుకు బయలుదేరిన నాయకులు

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం హైద రాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే పాసింజం ప్రమాదంలో భారతదేశం అనే అంశంపై సదస్సుకు పేట జిల్లా కేంద్రం నుండి సిపిఐ ఎంఎల్ ప్రజా పంథ పార్టీ డివిజన్ నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బి రాము మాట్లాడుతూ 2014లో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత భారత దేశంలో పాలన పాసింజం వైపు నడిపిస్తున్నారని అందులో భాగంగానే ప్రశ్నించే వారిని అణిచివేస్తున్నారని లౌకిక విలువలు కలిగి భిన్నత్వంలో ఏకత్వం గా ఉన్న దేశాన్ని కులం, మతం పేరుతో విడగొడుతూ మనుషుల మధ్య వైశ్యామ్యాలు పెంచుతూ హింసను ప్రేరేపిస్తున్నాడన్నారు. సాంప్రదాయం దేశ సంస్కృతి పేరిట అనాగరిక అంశాలను తీసుకొస్తూ దేశాన్ని చీకటి యుగంలోకి తీసుకెళ్తున్నారన్నారు. దేశ సంపదను ఆదాని, అంబా నీలకు అప్పచెప్పుతూ ప్రజలకు దేశ అభివృద్ధి అంటే వారిద్దరు మాత్రమే అనేలా చేస్తున్నారన్నారు. ఇవన్నీ ప్రశ్నించే వారిని దేశద్రోహులుగా చిత్రీకరిస్తూ నిర్భంధిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజలు ఇవన్నీ గ్రహించి దేశాన్ని మోడీ ఫాసిస్టు పాలన నుండి కాపాడుకోవాలని పిలువునిచ్చారు. ఈ సదస్సుకు బయలుదేరిన వారిలో పార్టీ డివిజన్ నాయకులు బి.యాదగిరి, బి. నరసింహ, ప్రశాంత్, జయ వెంకట్రాములు,కృష్ణ, అంజి, బాలకృష్ణ, రాములు,సాదిక్,సలీం,ఏ.రాములు, ఫిరుముద్దీన్, డి.నరసింహ తదితరులు ఉన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

ధరూర్ : ధరూర్ మండలం చింతరేవుల మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ హరిజన హనుమంతు శుక్రవారం నాడు తెల్లవారుజామున మృతి చెందారు. విషయం తెలుసుకున్న శ్రీ రమ్య ఇండస్ట్రీస్ అధినేత శ్రీ బండ్ల రాజశేఖర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ హనుమంతు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాడసానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

వివాహ వేడుకలలో బండ్ల జ్యోతి హాజరు

ధరూర్ : గద్వాల టౌన్ ,ధరూర్, గట్టు మండలం పరిధిలోని వివిధ గ్రామాలలోని వివాహ వేడుకలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం గట్టు మండల కేంద్రం గుణారి సురేష్ నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే గారి సతీమణి బండ్ల జ్యోతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపి సుమతి ఛైర్మన్ వెంకటేష్, రైతు బంధు సమితి అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, సర్పంచులు విజయ్ భాస్కర్ రెడ్డి, సత్య రెడ్డి, ఆలయ కమిటీ డైరెక్టర్ కమ్మరి రాము, గట్టు మండల యూత్ అధ్యక్షుడు సంతోష్, మహిళా నాయకురాలు మధుమతి, రాధా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గద్వాల తిమ్మప్ప, రామాంజనేయులు శ్యామ్ రెడ్డి , మేస్త్రి తిమ్మప్ప, యుగంధర్ గౌడ్, భీమ్ రెడ్డి, తిమ్మప్ప, రంగస్వామి, కృష్ణ, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి : ఆర్టీవో

నవతెలంగాణ -నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని ఆర్టీవో కార్యాలయంలో శుక్రవారం ఆర్టీవో వీరస్వామి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ప్రతి వాహనానికి నెంబర్ ప్లేట్ తప్పక ఉండాలని ఆర్సి లైసెన్స్ ఉండాలన్నారు. రవాణా వాహనాలు ఇతర వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లు చెల్లించాలని లేనియెడల జరిమానాలు విధిస్తామని అన్నారు. మైనర్లు వాహనాలు నడపరాదని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని ప్రతి వానదారుడు హెల్మెట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. వాహనాలపై ఉన్న చలాన్లను వసూలు చేసేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. సకాలంలో బకాయిలను చెల్లిస్తే ఎలాంటి జర్మనాలు ఉండవని లేని పక్షంలో 50శాతం నుండి 200శాతం వరకు జరిమినాలు వేస్తామన్నారు. పెండింగ్ చలాన్లు కట్టకుండా రాజకీయ నాయకుల రికమండ్లు తీసుకురాకూడదని అన్నారు. అనంతరం ప్రమాదాల నివారణకు అవగాహన వాహనమును ప్రారంభించారు.



ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవతెలంగాణ-ధరూర్

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు నియమించబడిన ప్రిసైడింగ్ సహాయ ప్రిసైడింగ్ అధికారులు, మైక్రోఅబ్జర్వర్లు ఏలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఎన్నికలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. శుక్రవారం జిల్లాకలెక్టరేట్ సమావేశపు హాలులో పీవోలు, ఏపీవోలు, మైక్రో అబ్జర్వర్స్ లతో ఏర్పాటుచేసిన రెండో శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల బ్యాలెట్ బాక్స్‌లు, బ్యాలట్ పేపర్‌ల నిర్వహణపై డెమో ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బ్యాలెట్ బాక్స్‌ను ఏ విధంగా ఓపెన్ చేయాలి, తర్వాత వాటిని సీల్ చేసే విధానం గురించి వివరించారు. ప్రతి ఒక పీవోలు , ఏపీవోలు బ్యాలట్ బాక్స్‌లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. బ్యాలెట్ పేపర్ల మడత చేసి బాక్స్‌లో వేసే విధానం గురించి ట్రైనర్స్ వివరిం చారు. బ్యాలెట్ పేపర్లు, బాక్సులు పోలింగ్ అధికారికి ఇస్తారని, ఖాళీ బాక్స్‌లను ఎజెంట్ల ముందు చూపించాల్సి ఉంటుందని తెలిపారు. బాక్సులు ఓపెన్ చేసేటప్పుడు పేపర్ సిల్ నంబర్ నమోదు డిక్లరేషన్ చేయాలన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల సామాగ్రి అందజేసి పోలింగ్ అయిన తర్వాత బ్యాలట్ బాక్స్‌లు సేకరించే సమయంలో మైక్రో అబ్జర్వర్ రిపోర్ట్ సంబంధిత అధికారికి అందజేయాలన్నారు. పీవో



డైరీ నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహన్, ఆర్డీవోరాములు, అసిస్టంట్‌డీఆర్డీఏ నాగేంద్రం, మిషన్‌బగీరథ శ్రీధర్‌రెడ్డి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ రమేష్‌బాబు, పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, పోలింగ్ అధికారులు, అసిస్టెంట్ పోలింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్‌లు, ఎల్‌డీఎం అయ్యపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలి

- జిల్లాఅదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్

నవతెలంగాణ -ధరూర్

జిల్లాలో బ్యాంకులకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని, స్వయం ఉపాధి మరియు వ్యవసాయానికి సంబంధించిన బ్యాంకులకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లాఅదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్ బ్యాంకర్లను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశంలో బ్యాంకు మేనేజర్లు మరియు రిజినల్ మేనేజర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లా లో వివిధ స్కీముల కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు రుణాల చెల్లింపులు జాప్యం లేకుండా అందించాల న్నారు. పీఎంఈజీపి, ముద్రలోన్ల గురించి మాట్లాడుతూ ఏం బ్యాంకులకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిలో ఎన్ని పరిష్కరించారని, ఇంకా ఎన్నిపెండింగ్ ఉన్నాయ ని బ్యాంకర్లను అడిగి తెలుసుకున్నారు. బ్యాంక్‌లలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను పరిశీలించి ఈ నెల చివరివరకు పూర్తిచేసి లబ్దిదారులకు రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంక్ రుణాలపై లబ్దిదారులకు వాటిపై అవగాహన కల్పించి వాటిని సరిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎల్‌డీఎం అయ్యపురెడ్డి, ఆర్‌బీఐ ఎల్‌డీవో తేజ, దీప్తబెహార, నాబార్డు డీడీఎం శ్రీని వాస్, పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, చేనేత పరిశ్రమ అభివృద్ధి అధికా రి గోవిందు, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ అధికారి రమేష్‌బాబు, ఉద్యనవన శాఖ అధికారి అక్బర్, వ్యవసాయ అధికారి గోవింద్‌నాయక్, సరోజ, బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.



మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి: కలెక్టర్

నవతెలంగాణ-ధరూర్

మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెంది సమాజాన్ని ముందుకు నడిపించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శుక్రవారం హరిత హెూటల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సృజనతో కలిసి మహిళా దినోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళా ఉద్యోగులు ఈ స్థాయికి చేరుకున్నారంటే వారి జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఉన్నత స్థాయికి చేరుకున్నారన్నారు. మహిళలు అన్నిరంగాల్లో ముందుకెళ్ళినప్పుడే సమాజం ఇంకా అభివృద్ధి చెందుతుందన్నారు. బాల్యవివాహాలు అరికట్టాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉందని కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు తల్లిదండ్రులను ఒప్పించి బాల్య వివాహాలు చేయకుండా అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు పౌష్టికాహారం అందజేస్తే వారికి పుట్టే బిడ్డ ఆరోగ్యకరంగా ఉంటుందని తెలిపారు. ఆడపిల్లల చదువుపట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధతీసుకోవాలని, ప్రతి ఇంటిలో తల్లిదండ్రులు ఆడ, మగ తేడా లేకుండా ఇద్దరిని ఒకేలా చూడాలన్నారు. ఒక కుటుంబంలో మహిళ అక్షరాస్యురాలు అయితే ఆ కుటుంబం బాగుపడుతుందని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళా సంరక్షణ, ఆరోగ్య పాత్ర పోషించాలని, ఆడపిల్లకు వివక్షత లేకుండా ఉన్నత విద్యనూ అందించి వారి వాళ్లమీద వారు నిలబడేలా వారిని ప్రోత్సహించాలన్నారు. మహిళలు మహిళా సాదికారత కోసం కృషి చేయాలన్నారు. ఎస్పీ సృజన మాట్లాడుతూ.. సమాజంలో అందరితో కలిసిపోయే ఉద్యోగస్తులు యూనిఫామ్ లేని పోలీసుల లాంటివారని, ప్రతి మహిళ ఉద్యోగి సమాజాభి వృద్ధిలో పాలుపంచుకుంటున్నారని ఎస్పీ తెలిపారు. మహిళలలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకు వస్తే వాటి పరిష్కారానికి పోలీసు శాఖ కృషి చేస్తుందని ఆమె తెలిపారు. మహిళలంటే చిన్న చూపు ఉండకుండా మన ఇంటిలోనే తల్లిదండ్రులు ఆడమగ పిల్లలను సమానంగా చూడాలన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని ఎస్పీ తెలిపారు. అనంతరం వివిధరంగాలలో సేవలందించిన మహిళా ఉద్యోగులకు బహుమతులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో విజయానాయక్ డీడబ్ల్యుఓ ముషాహిదా బేగం, డీఆర్డీఏ ఉమాదేవి, మార్కెట్‌యార్డ్ పుష్పమ్మ, ఎస్సీ, బీసీ అభివృద్ధి అధి కారి శ్వేతాప్రియదర్శిని, అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఏపీ ఎంలు, ఏపీవోలు పాల్గొన్నారు.



15 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం

నవతెలంగణ -ధరూర్

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఈ నెల మార్చి 15నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లాలోని 13 పరీక్ష కేంద్రాలకు, 13 డిపార్టెంటల్ నియమించి వారికి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖాధికారి ఎం. హృదయరాజు మాట్లా డుతూ.. ఐపిఈ నిబంధనలు తప్పక పాటించాలని, ఎలాంటి అవకత వకలు జరగకుండా ప్రశాంతంగా పరీక్షలు జరపాలని, విద్యార్థులను ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. మంచినీటి సదుపాయం, గాలి,వెలుతురు పరీక్షహాల్‌కు ఉండేటట్లుగా చూసుకోవాలి ప్రశ్నాపత్రాలను జాగ్రత్తగా ఇన్విజిలేటర్లు విద్యార్థులకు ఇచ్చేవిధంగా చూడాలని, సమయపాలన పాటించాలి విద్యార్థికి ఎటువంటి నష్టం జరగకుండా జాగ్రత్త వహించాలని, ఎటువంటి మాస్ కాపీయింగ్ కి పాల్పడినా కఠిన చర్యలు తప్పవు అని సమావేశం ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు శ్రీ రమేష్ లింగం బండ్ల దేవేందర్ రెడ్డి ప్రిన్సిపాల్ శ్రీ వీరన్న కృష్ణ శ్రీమతి పద్మావతి పాల్గొన్నారు.



విజ్ఞతతో ఆలోచిద్దాం విజ్ఞులకే పట్టం కడదాం

నవతెలంగాణ- కృష్ణ

విద్యారంగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ప్రొఫెసర్ వినయ్ బాబుకు మొదటి ప్రాధాన్యత ఓటు ఇచ్చి గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ టిపిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డప్ప కోరారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,జెడ్పిహెచ్ హైస్కూల్ కున్సీ మరియు కెజిబివి క్రిష్ణ లో ప్రొఫెసర్ ఏ వినయ్ బాబుకు మద్దతుగా టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ అత్యున్నత విద్య అర్హతలు వ్యక్తిత్వం నీతి నిజాయితీపరుడైన ప్రొఫెసర్ వినయ్ బాబుకు విద్యారంగం పట్ల అపార అనుభవం ఉందని తన గెలుపు శాసనమండలి హుందాతనాన్ని పెంచడమే కాకుండా విద్యారంగ సమస్యల పరిష్కారానికి దిక్సూచిలఉంటాడని అన్నారు. కొన్ని సంఘాలు రాజకీయ పార్టీలు టీచర్లను ప్రలోభ పెట్టడానికి ప్రయత్నిస్తున్నాయని వాటిని తెజంచి ప్రశ్నించే గొంతుకలకు పట్టం కట్టాలని కోరారు 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని ,ఏకీకృతసర్వీసు రూల్సు అమలుచేయలని,ఈ కుబేర్ పేరుతో పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, పండితుల పీఈటీల ప్రమోషన్లకు సంబంధించి కోర్టు వివాదాన్ని పరిష్కరించాలని ప్రమోషన్లు బదిలీల కు కోర్టు కేసును త్వరగా పరిష్కరించి రీ షెడ్యూల్ ప్రకటించాలని,కాంట్రక్టు వ్యవస్థను రద్దు చేసి,కేజీబీవీ సిబ్బందిని రెగులర్ ఉపాధ్యాయులుగా గుర్తించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లాప్రధానకార్యదర్శి రెడ్డప్ప నాయకులు జగదీష్, రామకృష్ణ, నవీన్ ,నరేష్ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాయిత్రి బాయి పూలే వర్ధంతి

నవ తెలంగాణ- అలంపూర్

మహిళ హక్కుల ఉద్యమ కారిణి సావిత్రి బాయ్ పూలే అని కెవిపిఎస్ నాయకులు అబ్దుల్ హక్ అన్నారు. శుక్రవారం కెవిపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో గాంధీ చౌక్‌లో సావిత్రి బాయి పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహిం చారు. సావిత్రి బాయి చిత్రపటానికి నాయకులు పులమలాలు వేసి నివాలర్పిం చారు. ఈ సందర్భంగా అబ్దుల్ హక్ మాట్లాడుతూ.. భారతదేశంలో ఆధునిక వ్యవస్థ నిర్మాణం కోసం మహిళల పీడిత కులాలకు విద్యావకాశాల కోసం పరితపిం చరని దేశంలో మొదటి మహిళ టీచరుగా తన కృషిని ప్రారంభించారని, సుదీర్ఘ కాలంపాటు తను సామజిక సేవ చేశారని, సత్యశోదక్ సమాజ నిర్వహకురాలుగా కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, మండల అధ్యక్షుడు వెంకటస్వామి, కార్యదర్శి నాగరాజు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నరసింహ, అయ్యప్ప, సిద్ధయ్య, గంగన్న, సుంకన్న, ఈశ్వర య్య, సురేష్ మౌలాలి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉండవెల్లి: విద్యాభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేసిన సావిత్రిబాయి అని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు అన్నారు. శుక్రవారం మండలంలోని కమిటీ ఆధ్వర్యంలో సావిత్రి బాయిపూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జిల్లా సహాయ కార్యదర్శి మాలిక్, మహబూబ్‌బాషా, రామాంజనేయులు, దుబ్బన్న పాల్గొన్నారు.





ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై సమీక్ష

నవతెలంగాణ -నారాయణపేట టౌన్

ఈ నెల 13న జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ప్రిసైడింగ్ అధికారులు రూట్ అధికారులు మైక్రో అబ్జర్వర్లకు ఎన్నికల నిర్వహణపై తుది విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో ప్రిసైడింగ్ అధికారుల అధికారులదే కీలక పాత్ర అని ఆర్డీవో రామచంద్ర నాయక్ అన్నారు. ఈ సందర్భంగా రూట్ అధికారులు మైక్రో అబ్జర్లు ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పనిచేయాలని వారి బాధ్య తలపై అవగాహన కల్పించారు. ఎన్నికల నిర్వహణపై ప్రత్యేక శిక్షణ పొందిన డీఈవో లేఖ తల్లి బీసీ సంక్షేమ శాఖ అధికారి కృష్ణమాచారి బాధ్యతలపై అవగా హన కల్పించారు. ఏవైనా అనుమానాలు ఉన్నచో ఇక్కడే నివృత్తి చేసుకోవాలని ఎక్కడ చిన్న పొరపాటు చేయవద్దని ఆర్డీవోఅన్నారు. జిల్లాలో 664 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని ఎన్నికల సజావుగా నిర్వహించేందుకు 5 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. సోమవారం మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి మెటీరియల్ జాగ్రత్తగా పరిశీలించి తీసుకొని పోలింగ్ కేంద్రానికి సకాలంలో చేరుకొని ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. సాయంత్రం 4:00 వరకు పోలింగ్ సజీవుగా నిర్వహించి డిస్ట్రిబ్యూషన్ సెంటర్కు పూర్తి మెటీరియల్‌తో నిబంధనల ప్రకారం హైదరాబాదులోని రిసెప్షన్ కేంద్రంలో అప్పగించాల్సి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో డీఈవో లియాకత్ అలీ, బీసీ సంక్షేమ శాఖ అధికారి కృష్ణమాచారి, రూట్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, ప్రిసైడింగ్ అధికారులు పాల్గొన్నారు.

రవన్న జీవితం ఆదర్శం

నవతెలంగాణ -ధరూర్

భారత విప్లవ యోధుడు అజ్ఞాత సూర్యుడు, కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) జీవితం ఆదర్శమని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి చింతరేవుల కృష్ణ అన్నారు. శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ రవన్న ఏడోవర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రవన్న సీపీఐ ఎంఎల్ ప్రజా పంథాలో కేంద్ర కమిటీ సభ్యులుగా, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా ఉంటూ, మార్క్సిజం - లెని నిజం మావో ఆలోచన విధానం వెలుగులో, దీర్ఘకాలిక సాయుధ ప్రజా యుద్ధ పంథాలో 45 సంవ త్సరాలుగా అలుపెరగని అజ్ఞాత జీవితం గడిపిన గొప్ప ఆదర్శ కమ్యూనిస్టు విప్లవ కారుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయు కో-శాధికారి జమ్మిచేడు కార్తీక్, శివకుమార్, సురేష్, వెంకటేష్, నర్సింహులు, బన్ని, గణేష్ తదితరులు పాల్గొన్నారు

ఈ నెల 13న ప్రజావాణి రద్దు

నవ తెలంగాణ -ధరూర్

ప్రతి సోమవారం ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 13న ని ర్వహించే ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లుజిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి శుక్రవా రం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఈ నెల 13న నిర్వహించాల్సిన ప్రజావాణిరద్దు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల పో లింగ్ నిర్వహణలో జిల్లా యంత్రాంగం, అధికారులు నిమగ్నమైనందున రద్దు చేస్తున్నట్లు తెలిపారు. విషయాన్ని జిల్లాప్రజలు గమనించాలని సూచించారు.

ఉన్నత లక్ష్యాలు సాధించాలంటే భయం వీడాలి

- మోటివేషన్ స్పీకర్ వేణు కళ్యాణ

నవ తెలంగాణ- కృష్ణ

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే తమలో ఉన్న భయాన్ని విడాలని ప్రముఖ మోటివేషన్ స్పీకర్ వేణు కళ్యాణ బోధించారు. శుక్రవారం మండలంలోని గుడెబల్లూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మోటివేషన్ స్పీకర్ వేణు కళ్యాణ్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిగమిం చాలంటే ప్రారంభం నుండే ఉన్నత లక్ష్యాలను పెంచుకోవాలని దాని సాధించుటకొరకు నిరంతర కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యార్థులతోపాటు మాగనూరు, మక్తల్ విద్యార్థులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ -ధరూర్

గత ఏడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఆహార భద్రత రేషన్ కార్డ్స్ దరఖాస్తుల విషయమై తగు చర్యలు తీసుకోవాలని ఐఎఫ్‌టీయూ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ వల్లూరు క్రాంతికి వినతిపత్రం అంజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు గంజిపేట రాజు మాట్లాడుతూ.. పేదమధ్య తరగతి కుటుంబాల కడుపు నింపిందుకు ప్రవేశపెట్టిన ఆహారభద్రతకోసం ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించినప్పటికీ వాటిని విచారించి మంజూరు చేయడంలో మాత్రం ప్రభుత్వ నిర్లక్ష్యం చేస్తుందన్నారు. జిల్లాలో దాదాపు 14000 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉందన్నారు. ఇప్పటికీ రేషన్‌కార్డులకోసం భారీగా దరఖాస్తులు వస్తున్నాయన్నారు. పేదలు నిత్యం కార్యాలయాల చుట్టు తిరిగినా అధికార నుండి ఎలాంటి భరోసా రావ డం లేదన్నారు. పేదలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే రేషన్‌కార్డుల జారీ ప్రక్రి యను ప్రారంభించాలని ప్రజల తరపున కోరారు. వినతిపత్రం అంజేసిన వారి లో జిల్లా ఉపాధ్యక్షుడు హైమద్‌ఖాన్, జిల్లా నాయకులు వెంకటేష్, కోళ్ల రాజు, గోపి, రవి, జమన్న, చిన్న, అనిల్, నవీన్, అఖిల్ తదితరులు ఉన్నారు.

నాయకత్వ లోపం వల్లే నియోజకవర్గం అభివృద్ధి చెందడం లేదు

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

నియోజవర్గంలో నాయకత్వలోపం వల్ల ఈ ప్రాంతం అభివృద్ధి చెందడం లేదని మాజీ మంత్రి చిత్తరంజన్ మండిపడ్డారు. ఉమ్మడి జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో వంద పడకల ఆసుపత్రుల భవనాల నిర్మాణం పూర్తయితే ఇక్కడ ఇప్పటివరకు అతిగతి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుంటే ఇక్కడి నాయకులు మాత్రం అభివృద్ధి విషయంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం విషయంలో సైతం ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా ఉన్నారని ఆయన విమర్శించారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి సంబంధించి డిస్ట్రిబ్యూటర్ కెనాల్ ఇప్పటివరకు చేపట్టకపోవడంపై స్థానిక ప్రజాప్రతినిధులు ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. హైదరాబాద్ కు అతి సమీపంలో ఉన్నప్పటికీ అభివృద్ధి లో మాత్రం వందల కిలోమీటర్ల దూరంలో ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. నియోజవర్గంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ చూడలేదని అన్నారు.

సకాలంలో కూలి డబ్బులు చెల్లించాలి



ఉండవల్లి : సకాలంలో కూలి డబ్బులు చెల్లించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కూలీలు తెలిపారు. ఎమ్మెల్సీ ఎలక్షన్లో నేపథ్యంలో మానవపాడు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలోని ఎమ్మెల్సీ బూతు గుర్తించారు. ఓటర్లకు అన్ని వసతులతో సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యాదగిరి ఎంపీడీవో రమణారావు ఆర్ఐ రంజిత్ కుమార్ రెడ్డి స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

హరితహారం మొక్కలకు నీళ్లు పడుతున్న అధికారులు.

మనపాడు మండల పరిధిలోని అమరాయి గ్రామంలో మండల అభివృద్ధి అధికారి రమణ రావు వాటర్ డే సందర్భంగా మొక్కలకు నీళ్ల పట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఉపాధి కూలీలతో మాట్లాడుతూ సకాలంలో కూలి డబ్బులు చెల్లించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కూలీలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాష ఫీల్డ్ అసిస్టెంట్లు కూలీలు పాల్గొన్నారు.